http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 13 మార్చి 2026

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## మన నిపుణులకు విదేశాల్లో ఫుల్ డిమాండ్

- భారత్‌కు మూడో ర్యాంకు!
- ప్రపంచవ్యాప్త విదేశీ నియామకాల్లో భారత్‌కు మూడో స్థానం
- ప్రపంచంలోని ఏఐ ట్రైనర్లలో 7.2 శాతం భారతీయులే
- అమెరికా తర్వాత అతిపెద్ద టాలెంట్ బేస్‌గా నిలిచిన ఇండియా
- భారత నిపుణుల కోసం యూఎస్, యూకే, ఆస్ట్రేలియా పోటీ
- భారత్‌లో ఏఐ ట్రైనర్ల సగటు వేతనం గంటకు 12 డాలర్లు

## విచారణ కొనసాగించాల్సిన

# అవసరం లేదు

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో విచారణ ముగించిన సుప్రీంకోర్టు
- బీఆర్ఎస్ పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ప్రకటించిన ధర్మాసనం
- ఇప్పటికే పిటిషన్లను స్పీకర్ పరిష్కరించినట్లు తెలిపిన న్యాయవాది సింఘ్వీ






**హైదరాబాద్**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సుప్రీంకోర్టు విచారణ ముగించింది. బీఆర్ఎస్ పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ధర్మాసనం ప్రకటించింది. ఇప్పటికే పిటిషన్లను స్పీకర్ పరిష్కరించినట్టు న్యాయవాది సింఘ్వీ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం వెలువరించారన్న సింఘ్వీ, పెండింగ్‌లో ఉన్న ఇద్దరిపై - మిగతా3లో



## గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి
- గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- ప్రధానంగా గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణంగానే ఈ పరిస్థితి వచ్చినట్లు కనబడుతోంది



## లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది

- నేనెప్పుడూ ఆ నియమాలు ఉల్లంఘించలేదు: స్పీకర్ ఓం బిర్లా
- 140 కోట్లమంది దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ
- స్పీకర్ సభా గౌరవానికి ప్రతీక అని ఓం బిర్లా వ్యాఖ్య

## చమురు ధరల ప్రకంపనలు

- భారీగా పతనమైన సెన్సెక్స్, నిఫ్టీ
- అంతర్జాతీయ చమురు ధరల ఒడిదొడుకులతో మార్కెట్లకు భారీగా నష్టాలు
- సెన్సెక్స్ 829 పాయింట్లు, నిఫ్టీ 227 పాయింట్లు నష్టం
- తీవ్రంగా నష్టపోయిన ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ రంగాల షేర్లు
- ఇంధన భద్రతపై ఇరాన్‌తో చర్చలు జరిపిన భారత విదేశాంగ మంత్రి



## విజయ్ వైపు.. ఆ ముగ్గురి చూపు

- టీవీకే అధినేత విజయ్ ఇచ్చిన పిలుపునకు స్పందించిన ముగ్గురు నేతలు
- ఈ ముగ్గురి విజయ్‌తో కలిసి మెగా కూటమి దిశగా కసరత్తులలో ఉన్నట్టు సమాచారాలు
- విజయ్‌కు మరింత బలాన్ని ఇచ్చేందుకు పీఎంకే వ్యవస్థాపకుడు రాందాస్ ఓ వైపు ,దివంగత సీఎం జె. జయలలిత నెచ్చెలి శశికళ మరోవైపు సన్నద్ధమవుతున్నట్టు సంకేతాలు
- అన్బుమణి పీఎంకే అన్నాడీఎంకే కూటమిలో చేరిన దృష్ట్యా, డీఎంకేలో తమకు అవకాశం లేక పోవడంతో ఇక విజయ్ పక్షాన నిలబడేందుకు సమత్తం



## ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు



- ఏప్రిల్ 24 వరకు కొనసాగనున్న ఒంటిపూట బడులు
- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కొనసాగనున్న పాఠశాలలు
- మార్చి నెల రెండో వారం ఆరంభంలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల పరిస్థితి ఏమిటనే ఆందోళనకు దారితీస్తోంది.
- శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**హైదరాబాద్**

పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఒంటపూట బడులు ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 24 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. అనంతరం వేసని సెలవులు ప్రకటించనున్నారు. వేసని సెలవులు ముగిసిన అనంతరం జూన్ నెల నుంచి - మిగతా3లో



## పార్లమెంట్‌లో చర్చ జరగాలి

- ప్రజలకు భయపడొద్దని చెబుతున్న మోదీనే భయపడుతున్నారు
- పార్లమెంట్ ప్రాంగణంలో ఎల్‌పీజీ కొరతాపై నిరసలు
- ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ
- ఎఫ్‌స్టీన్ పైల్స్, ఆదానీ కేసు కారణంగా ఆయన సభలోకి కూడా రాలేకపోతున్నారు.
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటి ప్రభావం భారత్‌పై ఎలా పడుతుందన్న అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిక్షాలు డిమాండ్ చేస్తున్నాయి

## నంబర్ వన్ బ్రాడ్‌కాస్టర్‌గా

# నెట్‌ఫ్లిక్స్

- హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే
- ఫ్యూచర్ సిటిలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం పెట్టుకుంటామంటే స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ
- నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా




**హైదరాబాద్**

నెట్‌ఫ్లిక్స్ సంస్థను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలా మంది ఇలాంటి స్టూడియో కోసం వెయిట్ చేస్తున్నారన్న ఆయన ప్రపంచవ్యాప్తంగా మంచి ప్రతిభను నెటిఫ్లిక్స్? వెలికితీస్తుందని కితాబిచ్చారు. హైదరాబాద్, నెట్‌ఫ్లిక్స్‌కు దగ్గరి పోలికలు ఉన్నాయని చెప్పారు. నెట్‌ఫ్లిక్స్ టాలెంట్ ఉన్న వాళ్లకు గొప్ప అవకాశాలు కల్పిస్తుందని, ఇప్పుడు గ్లోబల్ సిటీగా హైదరాబాద్ ఎదిగిందని అన్నారు. నెట్?ఫ్లిక్స్? ఐలైన్ స్టూడియోస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, తెలుగు అగ్రనటుడు రానాతో కలిసి - మిగతా3లో

# విజయ్ వైపు.. ఆ ముగ్గురి చూపు




**చెన్నై:** తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకే కూటముల్లో చేరే పార్టీల జాబితా దాదాపుగా ఖరారైంది. అయితే టీవీకే అధినేత విజయ్ ఇచ్చిన పిలుపునకు ఎట్టకేలకు ముగ్గురు స్పందించారు. ఈ ముగ్గురి విజయ్‌తో కలిసి మెగా కూటమి దిశగా కసరత్తులలో ఉన్నట్టు సమాచారాలు వెలువడ్డాయి. డీఎంకే మెగా కూటమి అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. ఇందులో ఏఏ పార?టలు ఉన్నాయో దాదాపుగా క్లారిటీ వచ్చినట్లే. ఇక, అన్నాడీఎంకే-- బీజేపీ కూటమిలోనూ అదే పరిస్థితి. కాగా సంకీర్ణ ధర్మం మేరకు పాలనలోనూ భాగస్వామ్యం అన్న నినాదంతో తనతో కలిసి వచ్చేవారికి అధికారంలో వాటా ఇస్తానన్న విజయ్ వైపుగా ఇంత వరకు ఎవ్వరూ దృష్టి పెట్ట లేదు. చివరకు ఒంటరిగానైనా ఎన్నికలను ఎదుర్కొనేందుకు సన్నద్ధమయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో విజయ్‌కు మరింత బలాన్ని ఇచ్చేందుకు పీఎంకే వ్యవస్థాపకుడు రాందాస్ ఓ వైపు ,దివంగత సీఎం జె. జయలలిత నెచ్చెలి శశికళ మరోవైపు సన్నద్ధమవుతున్నట్టు సంకేతాలు వెలువడ్డాయి. అన్బుమణి పీఎంకే అన్నాడీఎంకే కూటమిలో చేరిన దృష్ట్యా, డీఎంకేలో తమకు అవకాశం లేక పోవడంతో ఇక విజయ్ పక్షాన నిలబడేందుకు రాజకీయ అనుభవజ్ఞు?ఇడైన రాందాసు నిర్ణయించి, అందుకు సంబంధించిన సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిసింది. అదే సమయంలో రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రకటన చేసిన దివంగత సీఎం జయలలిత నెచ్చెలి చిన్నమ్మ శశికళ సైతం రాందాసు పిలుపునకు స్పందించినట్టు ప్రచారం.

**రహస్యంగా చర్చలు..**

ఈ ప్రచారానికి అద్దం పట్టే విధంగా ఆమె మంగళవారం రాత్రి తైలాపురంలో రాందాసుతో భేటీ కావడం ప్రాధాన్యతకు దారి తీసినట్లయ్యింది. తనకు వెన్నుపోటు పొడిచిన పళనిస్వామి, టీటీవీ దినకరన్‌కు గట్టిగా బుద్ధి చెప్పే రీతిలో అన్నాడీఎంకే కేడర్‌ను విజయ్ వైపుగా మళ్లించే దిశగా చిన్నమ్మవ్యూహాలకు పదును పెట్టనున్నట్టు సంకేతాలు వెలువడ్డాయి. వన్నియర్ సామాజిక వర్గం ఓటు బ్యాంక్, ముక్కళత్తోర్ సామాజిక వర్గం ఓటు బ్యాంక్‌ను విజయ్ వైపుగా మళ్లించే దిశగా ఆయనకు దన్నుగా నిలబడేందుకు సన్నద్ధమవుతున్నట్టు చర్చలు జోరందుకున్నాయి.
అదే సమయంలో దక్షిణ తమిళనాడులో వెనుకబడిన సామాజిక వర్గం ఓటు బ్యాంక్‌ను కలిగిన పుదియ తమిళగం నేత కృష్ణస్వామి సైతం విజయ్‌కు దన్నుగా నిలబడే రీతిలో సిద్ధమైనట్టు ఆయన మద్దతు దారులు పేర్కొంటున్నారు. అయితే సజావుగా వ్యవహారాలన్నీ సాగి, వ్యూహాలు ఫలించిన పక్షంలో విజయ్ నేతృత్వంలోమెగా కూటమి తథ్యమని రాందాసు ,చిన్నమ్మ శశికళ శిబిరంలోని కొందరు నేతలు పేర్కొంటుండటం గమనార్హం.

# లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది



దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ అని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ప్రతిపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిన్నటి సభలో వీగిపోయిన నేపథ్యంలో, గురువారం ఓం బిర్లా లోక్‌సభకు హాజరయ్యారు. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై 12 గంటల పాటు చర్చ జరిగిందని, ఈ క్రమంలో తన ప్రవర్తనపై ప్రతిపక్షం ఆందోళన వ్యక్తం చేసిన అంశాన్ని స్పీకర్ ప్రస్తావించారు. తాను ఎల్లప్పుడూ సభ నిర్దేశించిన నియమ నిబంధనలు, విధానాలకు లోబడే విధులు నిర్వర్తించినట్టు తెలిపారు. ఇకపై కూడా తన విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తానని పునరుద్ఘాటించారు. మంత్రి అయినా, ప్రతిపక్ష ఎంపీ అయినా, సభలోని ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. “సభలోని సభ్యులు సభా సంప్రదాయాలను బలోపేతం చేశారు. సభ గౌరవాన్ని పెంచారు. నాపై నమ్మకం ఉంచినందుకు అందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను. నా విధులను నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా నిర్వహిస్తానని మీకు హామీ ఇస్తున్నాను.”

**అందరికీ ఆ హక్కు ఉంటుంది!**

కొంత మంది సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్న ఆరోపణలపై ఓం బిర్లా స్పందించారు. “ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కొందరు సభ్యులు ఆరోపించారు. వాస్తవానికి మంత్రి అయినా లేదా ప్రతిపక్ష ఎంపీ అయినా, ఏ సభ్యుడైనా సరే, నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని నేను స్పష్టం చేయాలని అనుకుంటున్నాను” అని బిర్లా పేర్కొన్నారు.
సభా కార్యక్రమాలు సజావుగా జరగడానికి నిబంధనలు పాటించడం చాలా అవసరం అని ఓం బిర్లా అన్నారు. “సభ నిబంధనల ప్రకారమే నడుస్తుంది. ఈ నిబంధనలను ప్రభుత్వమో లేదా ప్రతిపక్షమే రూపొందించలేదు. నిబంధనలు అనేవి సభ్యులందరికీ సమానంగా వర్తిస్తాయి” అని ఆయన స్పష్టం చేశారు.

**ముందుగా నోటీసు ఇవ్వాల్సిందే!**

‘ఏ అంశం మీదనైనా మాట్లాడాలని అనుకుంటే, ప్రధాన మంత్రైనా, మరెవరైనా ముందుగా నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాతే వారికి అనుమతి లభిస్తుంది. కనుక ఈ సభలోని ఏ సభ్యునికి కూడా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా మాట్లాడే హక్కు ఉండదు’ అని స్పీకర్ ఓం బిర్లా తేల్చిచెప్పారు.

**నా దగ్గర ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఉండవ్?!**

కొంత మంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడాలని అనుకున్నప్పుడు, వారి మైక్‌లను కట్ చేస్తున్నారనే ఆరోపణలపై ఓం బిర్లా తనదైన శైలిలో స్పందించారు. సభలోని ప్రతి ఒక్కరికీ వాక్ స్వాతంత్ర్యం ఉంటుందని, అయితే వారు నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. “మైక్‌ను ఆన్ చేయడానికి, లేదా ఆఫ్ చేయడానికి నా దగ్గర ఎటువంటి స్విచ్ ఉండదు. సభాధ్యక్షులు ఒక సభ్యునికి మాట్లాడడానికి అనుమతి ఇచ్చినప్పుడు మాత్రమే ఆ మైక్ ఆన్ అవుతుంది” అని స్పష్టం చేశారు.

**ప్రతిపక్షాల నిరసనలు**

ఓం బిర్లా గురువారం లోక్?సభకు వచ్చిన సమయంలో, విపక్షాలు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, నిరసన వ్యక్తం చేశాయి. దీనితో ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో సభ సజావుగా సాగేలా సహకరించాలని ఇండియా కూటమి ఎంపీలను కోరారు. ‘ప్రశ్నోత్తరాల సమయం అనేది పార్లమెంటరీ కార్యకలాపాల్లో అత్యంత కీలకమైనది. దీనిని కొనసాగినివ్వాలని నేను కోరుతున్నాను. ఎంపీలు తమ సమస్యలను ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తి ప్రభుత్వం దానికి జవాబుదారీగా ఉండేలా చేయవచ్చు. గత రెండు రోజులుగా జరిగిన చర్చపై మధ్యాహ్నం నా అభిప్రాయాలను చెబుతాను’ అని అన్నారు. అయినప్పటికీ విపక్షాలు శాంతించకపోవడం గమనార్హం. దీనితో తన ప్రసంగం ముగిసిన వెంటనే బిర్లా సభను వాయిదా వేశారు.

# పార్లమెంట్‌లో చర్చ జరగాలి



దేశంలో ఎల్‌పీజీ సిలిండర్ల కొరత వేళ ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజలు భయపడవద్దని చెబుతున్న ప్రధాని స్వయంగా ఆయనే భయపడుతున్నారని విమర్శలు గుప్పించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అమెరికాలో అదానీ కేసు కారణంగా ప్రధాని మోదీ భయపడుతున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎల్?పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత ఉందనే నివేదికలపై కాంగ్రెస్ నాయకులు గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో నిరసనలు చేపట్టారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ‘ప్రజలకు భయపడాల్సిన అవసరం లేదని ప్రధాని మోదీ చెబుతున్నారు. కానీ ఆయనే వేరే కారణాల వల్ల భయాందోళనకు గురవుతున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, ఆదానీ కేసు కారణంగా ఆయన సభలోకి కూడా రాలేకపోతున్నారు. బ్నుధవారం కూడా ప్రధాని కుర్చీ ఖాళీగా ఉంది. అంటే ఆయన దేశానికి భయపడకూడదని చెబుతున్నారు. కానీ ఆయనే భయపడ్డారు’ అని రాహుల్ గాంధీ అన్నారు.

**పార్లమెంట్‌లో చర్చ జరగాలి**

దేశంలో ఎల్‌పీజీ కొరతపై వస్తున్న నివేదికలపై పార్లమెంట్‌లో చర్చలు జరపాలని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రజలకు భరోసా ఇవ్వడానికి, ఇలాంటి ముఖ్యమైన సమస్యలపై చర్చిండానికి పార్లమెంట్ సరైన వేదిక అని అన్నారు. ‘ఎల్‌పీజీ సిలిండర్ల కోసం ప్రజలు ఎంతసేపు క్యూలో నిలబడుతున్నారో అందరికీ తెలుసు. కొన్ని రెస్టారెంట్లు గ్యాస్ లేకపోవడంతో వంట చేయలేని పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. దేశంలో ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. ప్రజల సమస్యలను పార్లమెంట్ చర్చించి వారికి స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. ప్రభుత్వం తన ఇష్ట ప్రకారం మాత్రమే వ్యవహరించకుండా ప్రజల సమస్యలను వినాలి’ అని శశి థరూర్ అభిప్రాయపడ్డారు.

**పశ్చిమాసియా పరిస్థితిపై చర్చకు డిమాండ్**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటి ప్రభావం భారత్‌పై ఎలా పడుతుందన్న అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిక్షాలు డిమాండ్ చేస్తున్నాయని కాంగ్రెస్ తెలిపింది. అందుకు మోదీ సర్కార్ భయపడుతోందని అందుకే ఈ చర్చకు ప్రభుత్వం మొండిగా నిరాకరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. మోదీ సర్కార్ విదేశాంగ విధానం ఇప్పటికే పూర్తిగా బహిర్గతమైందని, అందుకే చర్చకు వెనుకడుగు వేస్తోందని ఆరోపించారు. ఈ సమయంలో ప్రజలకు నిజం తెలుసుకునే హక్కు ఉందని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయని తెలిపారు.
దేశంలో ఇంధన సంక్షోభం మరింత తీవ్రమవుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన నకిలీ హామీలు ప్రభుత్వ అమసర్థతను బయటపెడుతున్నాయని విమర్శించారు. పశ్చిమాసియాలో రాబోయే యుద్ధం గురించి ప్రభుత్వానికి ముందే తెలుసని, అయినప్పటికీ ఇంధన సరఫరాపై సరైన చర్యలు తీసుకోలేదని ఖర్గే ఆరోపించారు.

**‘సంక్షోభాన్ని నియంత్రించే ప్రయత్నాలు చేస్తున్నాం’**

మరోవైపు ఎల్?పీజీ సంక్షోభాన్ని నియంత్రించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి సురేశ్ గోపి తెలిపారు. అదనపు సరఫరాను పొందేందుకు భారత్? కోసం మార్గాలు తెరుచుకుంటున్నాయని తెలిపారు. కొన్ని కారణాల వల్ల హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాకు సంబంధించిన కొన్ని విషయాలను వెల్లడించలేమని చెప్పారు. గ్యాస్ ధరలను నియంత్రించడానికి ఒక యంత్రాంగం ఉందని, దాని నిర్ణయాలకు అనుగుణంగా చర్యలు ఉంటాయని చెప్పారు.
దేశంలో వంటగ్యాస్ సంక్షోభం తీవ్రమవుతుంది. ఫలితంగా హోటళ్లు, రెస్టారెంట్లు ఇబ్బందులు పడుతున్నాయి. కొన్ని తాత్కాలికంగా మూతపడ్డాయి. అటు ఆలయాలు, మఠాలపై కూడా వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో ‘రామ్ రసోయీ ‘ అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. గ్యాస్ బదులు మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

## మన నిపుణులకు విదేశాల్లో ఫుల్ డిమాండ్



గ్లోబల్ డిజిటల్ వర్క్‌ఫోర్స్‌లో భారత్ తన పాత్రను వేగంగా విస్తరించుకుంటోంది. ప్రపంచ వ్యాప్తంగా విదేశీ నియామకాలు జరిపే దేశాల్లో భారత్ మూడో అతిపెద్ద దేశంగా నిలిచింది. అంతేకాకుండా, ప్రపంచంలోని మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ట్రైనర్లలో 7.2 శాతం వాటాతో కీలక శక్తిగా ఎదుగుతోందని ఓ నివేదిక వెల్లడించింది. డీల్ అనే సంస్థ గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, ప్రపంచంలో అత్యంత అధిక ప్రతిభా వనరులు కలిగిన దేశాల్లో అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ విషయంలో ఫిలిప్పీన్స్, కెనడా వంటి దేశాలను భారత్ అధిగమించింది. గ్లోబల్ లేబర్ మార్కెట్‌లో వస్తున్న మార్పులను ఈ నివేదిక హైలైట్ చేసింది. ముఖ్యంగా ఏఐ ట్రైనింగ్ ఒక కొత్త వృత్తిగా ఆవిర్భవించడం, ప్రత్యేక నైపుణ్యాల కోసం స్టార్టప్‌లు అంతర్జాతీయ నియామకాలు చేపట్టడం వంటి అంశాలను ప్రస్తావించింది. భారతీయ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. గత ఏడాదితో పోలిస్తే, అమెరికా నుంచి భారత్‌లో నియామకాలు 24 శాతం, యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి 64 శాతం, ఆస్ట్రేలియా నుంచి 61.5 శాతం పెరిగాయి. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, టెస్టింగ్, యూజర్ ఇంటర్‌ఫేస్ వంటి ఉద్యోగాలకు బాగా డిమాండ్ ఉంది. ఈ నివేదికలో ఏఐ ట్రైనర్ల వృద్ధి మరో ముఖ్యమైన అంశం. ప్రపంచవ్యాప్తంగా 600కు పైగా సంస్థల్లో సుమారు 70,000 మంది ఏఐ సిస్టమ్‌లకు శిక్షణ ఇస్తున్నారని తేలింది. సాధారణంగా గ్లోబల్ మార్కెట్‌లో ఏఐ ట్రైనర్లు గంటకు 15 నుంచి 20 డాలర్లు సంపాదిస్తుండగా, నిపుణులు గంటకు 50 నుంచి 100 డాలర్ల వరకు ఆర్జిస్తున్నారు. అయితే, భారత్‌లో ఏఐ ట్రైనర్ల సగటు వేతనం గంటకు 12 డాలర్లుగా ఉందని నివేదిక పేర్కొంది. ఇది గ్లోబల్ లేబర్ మార్కెట్లలోని వ్యత్యాసాలను సూచిస్తోంది.

## చమురు ధరల ప్రకంపనలు



అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో నెలకొన్న తీవ్ర అస్థిరత గురువారం భారత స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతినడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి వెల్లువెత్తింది. దీంతో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసేసరికి, బీఎస్‌ఈ సెన్సెక్స్ 829.29 పాయింట్లు క్షీణించి 76,034.42 వద్ద స్థిరపడింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 227.70 పాయింట్లు నష్టపోయి 23,639.15 వద్ద ముగిసింది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలు కూడా మార్కెట్ల పతనానికి కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రితో సముద్ర, ఇంధన భద్రతపై చర్చలు జరిపారు. హోర్ముజ్ జలసంధి గుండా భారత జెండా ఉన్న నౌకలను సురక్షితంగా వెళ్లనిస్తామని ఇరాన్ హామీ ఇచ్చినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ సెషన్‌లో నిఫ్టీ50 సూచీలో ఆటోమొబైల్ కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, మారుతీ సుజుకీ ఇండియా టాప్ లూజర్లుగా నిలిచాయి. గ్యాస్ సరఫరాపై ఆంక్షలు, కొరత ఏర్పడవచ్చన్న భయాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ అత్యధికంగా పతనమైంది. ఎఫ్ఎంసీజీ, రియాల్టీ సూచీలు కూడా నష్టపోయాయి. అయితే, ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ లాభపడిన ఏకైక రంగంగా నిలిచింది. బెంచ్‌మార్క్ సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.69 శాతం మేర క్షీణించాయి. సాంకేతికంగా నిఫ్టీకి 23,500 వద్ద బలమైన మద్దతు ఉందని, 23,700 వద్ద నిరోధం ఎదురుకావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే చారిత్రక కనిష్ఠానికి పడిపోయిన రూపాయి, ఆర్‌బీఐ చర్యలతో స్వల్పంగా కోలుకుంది.

## బద్రీనాథ్, కేదార్‌నాథ్ సహా 47 గుడుల్లోకి హిందూయేతరులకు నో ఎంట్రీ

మరికొద్ది రోజుల్లో చార్‌ధామ్ యాత్ర జరగనున్న వేళ ఉత్తరాఖండ్‌లో కీలక పరిణామం జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి ఇకపై హిందువులను మాత్రమే అనుమతించనున్నారు. ఈ ఆలయాల్లోకి హిందూయేతరుల ప్రవేశంపై నిషేధం విధిస్తున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) ప్రకటించింది. బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలతో పాటు కమిటీ పరిధిలోకి వచ్చే 47 దేవాలయాల్లోనూ ఇదే ఎంట్రీ నిబంధన వర్తిస్తుందని వెల్లడించింది.
2026 జనవరిలో ఉత్తరాఖండ్‌లోని గంగా సభ ‘హర్ కీ పౌడీ’ ఘాట్‌కు హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో ‘హర్? కీ పౌడీ’ ఘాట్‌లోని పలుచోట్ల హిందూయేతరులకు ప్రవేశం లేదని బోర్డులు కూడా పెట్టింది. దీంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత చార్‌ధామ్‌లోకి హిందువులు కాని వారిని అనుమతించకూడదని డిమాండ్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది ఈ ఏడాది జనవరిలో కీలక ప్రకటన చేశారు. బీకేటీసీ పరిధిలో ఉన్న దేవాలయాలలో హిందూయేతరుల ప్రవేశాన్ని నిషేధించే తీర్మానాన్ని ఆమోదిస్తామని అన్నారు.

**బడ్జెట్ సమావేశంలో నిర్ణయం**

మార్చి 10న డెహ్రాడూన్‌లోని బీకేటీసీ క్యాంప్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం జరిగింది. బీకేటీసీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.121.7 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించారు. అలాగే బీకేటీసీ పరిధిలోని బద్రీనాథ్, కేదార్‌నాథ్‌తో సహా 47 దేవాలయాల్లోకి హిందూయేతరుల ప్రవేశాన్ని నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే : అసదుద్దీన్ ఓవైసీ**

ఈ నిర్ణయంపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. హరిద్వార్‌లో హిందూయేతరుల ప్రవేశంపై నిషేధం విధిస్తూ పోస్టర్లు వేయడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని ఓవైసీ అన్నారు. ఇది అంటరానితనం, సమానత్వ హక్కును ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడ్డారు. అటువంటి భావజాలాన్ని కలిగి ఉండటం అంటే చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు.
మరోవైపు, ఇటువంటి ఆంక్షలు సమాజంలో విభజనను తీవ్రతరం చేస్తాయని జమియత్ ఉలేమా-ఎ-హింద్ అధ్యక్షుడు అర్షద్ మదానీ తెలిపారు. ఇది భారతదేశ సంస్కృతి, పరస్పర గౌరవ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆలయాల్లోకి హిందూయేతరుల ప్రవేశంపై నిషేధం విధించడాన్ని ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ సమర్థించారు. ఇది మతానికి సంబంధించిన విషయమని అన్నారు. హిందూయేతరులు గుడిలోకి ప్రవేశించకూడదని ఆలయ కమిటీ నిర్ణయిస్తే, ఎవరూ అభ్యంతరం చెప్పకూడదని పేర్కొన్నారు. మక్కా, మదీనాలో ముస్లిమేతరులకు అనుమతి లేదని, దానికి ఎవరూ అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మతపరమైన విషయాల్లో రాజకీయాలు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అయితే బీకేటీసీ తీసుకున్న నిర్ణయంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ స్పందించారు. మతపరమైన ప్రదేశాలను నిర్వహించే సంస్థలు, వ్యక్తులతో సంప్రదించిన తర్వాత ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని మతపరమైన, పవిత్ర స్థలాలను తీర్థ సభ, గంగా సభ, కేదార్ సభ, బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ, పూజ్య సంత్ సమాజ్ నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వారందరి అభిప్రాయాలు ఆధారంగా ముందుకు సాగుతుందని వెల్లడించారు. హిందూ మతం, సనాతన ధర్మాన్ని పాటించేవారిని కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు స్వాగతిస్తున్నామని బీకేటీసీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది తెలిపారు.

# నంబర్ వన్ బ్రాడ్‌కాస్టర్‌గా నెట్‌ఫ్లిక్స్

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. ఇందులో ఐలైన్ స్టూడియోస్ ప్రతినిధులు కూడా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని నెట్‌ఫ్లిక్స్ కూడా ఆ దిశగా దృష్టి పెట్టినట్లు ఒకసారి ఆర్టికల్ చదివానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ భవిష్యత్తులో స్పోర్ట్స్ విభాగంలో నంబర్ వన్ బ్రాడ్‌కాస్టర్‌గా ఎదుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసాను ఇచ్చారు. సినిమాలపై తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని, మూవీస్ చూడటం చాలా ఇష్టమని అన్నారు. ఫ్యూచర్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం పెట్టుకుంటామంటే స్థలం కేటాయిస్తామని, నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కంపెనీని కూడా అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు.

**ఇలాంటి స్టూడియో ఎంతగానో ఉపయోగపడుతుంది**

హైదరాబాద్‌లో ఐలైన్ స్టూడియోను ప్రారంభించడం సంతోషంగా ఉందని ప్రముఖ నటుడు రానా అన్నారు. ఐలైన్ వంటి సంస్థ హైదరాబాద్‌కి రావడం ఇక్కడి సినిమాలు, అవి సాధించిన విజయాల గురించి చెప్పడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నటులకు, దర్శకులకు, ప్రొడ్యూసర్లకు ఇలాంటి స్టూడియో భవిష్యత్తులో ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.

**బాహుబలి వల్ల వీఎఫ్ఎక్స్ అర్థమైంది**

గతంలో పరిమితమైన ఆర్థిక వనరులతోనే అదీ కూడా చాలా తక్కువ మంది సినిమాలను నిర్మించేవాళ్లని రానా అన్నారు. ఇప్పుడు సినిమాల్లో సరికొత్తగా టెక్నాలజీ వినియోగం పెరగడం, ఐలైన్ వంటి స్టూడియోలు ఇక్కడికి రావడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. బాహుబలి వంటి సినిమాల కారణంగా వీఎఫ్ఎక్స్ ఎలా ఉంటుంది, అద్భుతాలు ఎలా చెయొచ్చో తెలుసుకున్నట్లు చెప్పారు. సహజంగా షూటింగ్? చేయడం యాక్టర్స్ చూస్తుంటారు, కానీ స్టూడియోలో క్రియేట్ చేసిన ప్రపంచంలో కూడా నటనను నేర్చుకుంటారన్నారు.




"హైదరాబాద్ నగరం ముఖ్యంగా సినిమా చిత్ర పరిశ్రమ ఈ స్థాయిలో ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. సినిమా పరిశ్రమను ఆనాడు చెన్నై నుంచి ఇక్కడికి రావడానికి ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు స్టూడియోలు ఏర్పాటు చేయడంకో సాకారమైంది. ప్రపంచ స్థాయి టాలెంట్?ను ఇక్కడ ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు. ఈరోజు హైదరాబాద్?కు నెట్?ఫ్లిక్స్? వచ్చిందంటే హాలీవుడ్? వచ్చినట్లే. ఇది నా కలకు ముందు అడుగుగా భావిస్తున్నాను. ఈ విషయాన్నే నా మిత్రులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు చెప్పి ఉంటా. ఇదేదో కేవలం టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ కాదు. ప్రస్తుతం ఫోకస్? అంతా హాలీవుడ్? పైనే. నెట్?ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఉందని చెప్పడానికి నేను గర్వంగా ఫీలవుతున్నా. నేను అధికారికంగానే చెబుతున్న హాలీవుడ్ ఇక్కడ ఉంది. నా కల త్వరలోనే సాకారం కాబోతుంది. నెట్?ఫ్లిక్స్?ను, ఐలైన్? సీఈవో జెఫ్?ను సంతోషంగా హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నా"

సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంపై తాజాగా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. " తెలంగాణకు నెట్‌ఫ్లిక్స్‌ను స్వాగతిస్తూ, సృజనాత్మకత, ఆవిష్కరణ, ప్రపంచ ఆకర్షించడానికి ఈ సహకారం ఉంటుంది. హైదరాబాద్, నెట్‌ఫ్లిక్స్ కలిసి ప్రపంచంలో ప్రతిభ, అవకాశాలు, సంస్కృతులను అనుసంధానించే ద్వారాలుగా పనిచేస్తాయి. అంతర్జాతీయ వినోదం, సృజనాత్మక పరిణామానికి అర్థవంతంగా దోహదపడతాయి" అని రాసుకొచ్చారు.

# శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది

**హైదరాబాద్ :** ఆ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లో ఇబ్బడి ముబ్బడిగా కారెక్కేస్తున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి మొదలు బీజేపీ వరకు అన్ని పార్టీల నుంచి గులాబీ కండువా కప్పుకుంటున్నారు. దీంతో ఆ సెగ్మెంట్‌లో కారు ఓవర్ లోడ్ అయ్యిందన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరిపోవడంతో ఇప్పుడు వచ్చిన వాళ్లంతా టికెట్‌పై ఆశలు పెట్టుకుంటున్నారట. జంపింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్ హైకమాండ్. లీడర్లతో పాటు క్యాడర్‌ను బలోపేతం చేసుకునే పనిలో పడింది. ఈ క్రమంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులను, కార్యకర్తలను భారీగా పార్టీలో చేర్చుకుంటోంది గులాబీ పార్టీ. గ్రేటర్ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గంపై అయితే కారు పార్టీ ఇంకింత కాన్సంట్రేషన్ పెడుతోంది. కారు పార్టీ గుర్తుపై గెలిచిన అరికెపూడి గాంధీ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అక్కడ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేకంగా దృష్టి సారించింది. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ ఇంచార్జ్ బాధ్యతలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అప్పగించింది అధిష్టానం. మాధవరం తన నియోజకవర్గం కూకట్‌పల్లి అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే..ఇంచార్జ్‌గా ఉన్న శేరిలింగంపల్లిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలను భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొస్తూ..వరుసగా జాయినింగ్‌లు చేపిస్తున్నారు. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో లేనన్ని చేరికలు బీఆర్ఎస్‌లో జరుగుతున్నాయన్న చర్చ ఉంది. ఇంతవరకు బాగానే ఉన్నా..ఇప్పటికే పార్టీలో ఉన్న వాళ్లు, కొత్తగా పార్టీలో చేరుతున్న వాళ్లు పెరిగిపోవడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొందన్న టాక్ వినిపిస్తోంది. ఉద్యమకాలం నుంచి బీఆర్ఎస్‌లో ఉన్న నేతలు, క్యాడర్‌కు కొత్తగా పార్టీలోకి వచ్చిన వాళ్లతో సమన్వయం కొరవడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించే వాళ్లు అంతకంతకు పెరిగిపోతున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు




పార్టీలో చేరిన నేతలంతా టికెట్ ఆశల్లో భాగంగానే గులాబీ కండువా కప్పుకున్నట్లు ఇన్ సైడ్ టాక్ నడుస్తోంది. అయితే ఎన్నిక ఏదైనా శేరిలింగంపల్లిలో గెలుపు బీఆర్ఎస్‌దే అనే ఊపు ఉండేది. మళ్లీ అలాంటి జోష్ రావాలంటే నియోజకవర్గానికి పూర్తిస్థాయి ఇంచార్జ్‌ను నియమించాలన్న డిమాండ్స్ పార్టీలో వ్యక్తమవుతున్నాయట. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవలే బీజేపీని వీడి కారెక్కిన మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి నివాసానికి వెళ్లడంతో బీఆర్ఎస్ పార్టీలో శేరిలింగంపల్లి నియోజకవర్గంపై జోరుగా చర్చ మొదలైంది. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన ఆమెకు పార్టీ అంత ప్రాధాన్యం ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందని ఆరా తీస్తున్నారట నేతలు. పార్టీలో ముందు నుంచి ఉన్న వారి సంగతేంటన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది. మాజీ కార్పొరేటర్, నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు సాయిబాబ తనకు ఇంచార్జ్‌గా బాధ్యతలు ఇస్తారని ఆశలు పెట్టుకున్నారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న తనకు అవకాశం వస్తుందని ఆయన భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ ఇచ్చే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ఉంటారన్న అభిప్రాయాలున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీలో పని చేస్తున్న చిర్రా రవీందర్ యాదవ్ కూడా టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మాజీ కార్పొరేటర్లు నవతా రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ తమకే వస్తుందని చెప్పుకుంటున్నారట. దీంతో తమను నియోజకవర్గంలో నడిపించే నాయకుడు ఎవరనేది తెలియక బీఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో ఉందట. బీఆర్ఎస్ అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో? మిగతా ఆశావహులను ఎక్కడ అడ్జస్ట్ చేస్తారో చూడాలి.

# నిజాం వారసుల ఆస్తులు 10వేల కోట్లు..

**హైదరాబాద్ :** హైదరాబాద్‌ను ఏలిన ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ వారసుల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న ఆస్తుల యుద్ధం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది. సుమారు 400 మందికి పైగా ఉన్న నిజాం వారసుల మధ్య గతంలో తీవ్రమైన విభేదాలు, కోర్టు కేసులు ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో వారంతా ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చారు. కోర్టు వారికి రూ. పది వేలకోట్ల ఆస్తులపై హక్కులు ఇచ్చింది. ఇప్పుడు వీరంతా ఈ ఆస్తుల్ని పంచుకోనున్నారు. నిజాం మరణం తర్వాత ఆయన అపారమైన సంపదపై హక్కుల కోసం వారసుల మధ్య సుదీర్ఘ పోరాటం సాగింది. అయితే, కాలక్రమేణా న్యాయపోరాటాల వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని గుర్తించిన వారసులు, ఒకే తాటిపైకి వచ్చి చర్చలు జరుపుతున్నారు. తమ వాటాల ప్రకారం ఆస్తిలో భాగం లేదా తగిన పరిహారం తీసుకునేలా ఒక ఫార్ములాను వారు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఫలక్‌నుమా, చౌమహల్లా వంటి రాజభవనాలు ఈ ఆస్తుల జాబితాలో ఉన్నాయి. నిజాం ఆస్తులు ఆయన వ్యక్తిగతం కావని కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే కోర్టు నిజాం కుటుంబానికే చెందుతాయని స్పష్టం చేయడంతో, ఆస్తుల అమ్మకం, అభివృద్ధిపై ఉన్న చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఈ తీర్పు ఆధారంగా వారసులందరికీ వారి వాటాలను పక్కాగా లెక్కగట్టే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా నిజాం ట్రస్టుల పరిధిలో ఉన్న భూములు, భవనాలను విక్రయించి వచ్చే ఆదాయాన్ని అందరికీ సమానంగా పంచే ప్రక్రియ ఇప్పుడు ఊపందుకోనుంది హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న



ఖరీదైన భూములు, చారిత్రక భవనాల విలువ నేడు వేల కోట్లకు చేరుకుంది. కేవలం ప్యాలెస్‌లు మాత్రమే కాకుండా, వివిధ ప్రాంతాల్లో ఉన్న నిజాం ఆస్తుల విక్రయం ద్వారా వచ్చే నిధులను 400 మందికి పైగా ఉన్న వారసులకు పంపిణీ చేయడం ఒక పెద్ద టాస్క్. అయితే, వారసులందరూ ఏకాభిప్రాయానికి రావడంతో, ఈ పంపిణీ ప్రక్రియలో గందరగోళం తగ్గే అవకాశం ఉంది. నిజాం వారసుల మధ్య కుదిరిన ఈ అవగాహన కేవలం ఆస్తుల పంపిణీకే పరిమితం కాకుండా, నిజాం వారసత్వాన్ని కాపాడటంపై కూడా దృష్టి సారిస్తోంది. చౌమహల్లా వంటి ప్యాలెస్‌లను పర్యాటక కేంద్రాలుగా కొనసాగిస్తూనే, ఇతర వాణిజ్య ఆస్తుల ద్వారా లబ్ధి పొందాలని వారు భావిస్తున్నారు.

## ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు

-మొదటిపేజీ తరువాయి

2026-27 విద్యాసంవత్సరం ప్రారంభం కానుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో భానుడు ఉగ్రరూపాన్ని దాల్చుతున్న విషయం తెలిసిందే. గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. మార్చి నెల రెండో వారం ఆరంభంలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల పరిస్థితి ఏమిటనే ఆందోళనకు దారితీస్తోంది. దీంతో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఒంటిపూట బడులు ప్రారంభించారు. ఈ వేసవికాంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే తల్లిదండ్రులు పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.

**శనివారం నుంచి పరీక్షలు ప్రారంభం**

మరోవైపు తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ గత డిసెంబర్ 9న విడుదలైంది. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నట్లు బోర్డ్? ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలిపింది. ఈ మేరకు ఎస్ఎస్‌సీ ఒక ప్రకటన విడుదల చేసింది. మార్చి 14వ తేదీన (శనివారం) నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది.

**సైన్స్ పరీక్ష రెండు భాగాలుగా**

పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తారు. సైన్స్ సబ్జెక్టుల్లో (ఫిజిక్స్, బయాలజీ) సంబంధించి పరీక్ష విధానంలో ప్రకటనలో స్పష్టత ఇచ్చారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలు రెండు భాగాలుగా వేర్వేరు రోజుల్లో వారం రోజుల వ్యవధితో జరగనున్నాయి. ముఖ్యంగా బయాలజీ, సోషల్ స్టడీస్ పరీక్షలకు మధ్య ఎక్కువగా 5 రోజుల గ్యాప్? ఉంది.

## విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

బుధవారం తుది తీర్పు ఇచ్చినట్టు తెలిపారు. సుప్రీంకోర్టులో ఇంకా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్పీకర్ న్యాయవాది సింఘ్వీ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. 2 రోజుల్లో స్పీకర్ తన తీర్పు కాపీలు ఫిర్యాదుదారులకు ఇవ్వాలని పేర్కొంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో విచారణ ముగిసినట్లు జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం ప్రకటించింది.

**అసలేం జరిగింది**

తమ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, చింత ప్రభాకర్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

**ఆ పది మంది ఎమెల్యేలు**

అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి), బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల), ఎం.సంజయ్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), కాలె యాదయ్య (చేవెళ్ల), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్).

**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బీఆర్ఎస్ పార్టీ**

ఈ ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు ఒకసారి 3 నెలలు, తర్వాత మరో 4 వారాల సమయాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో న్యాయనిపుణులు, అడ్వకేట్ జనరల్‌తో చర్చించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆ 10 మంది శాసన సభ్యులకు నోటీసులు జారీ చేశారు. 10 మంది ఎమ్మెల్యేలు తమ వివరణలను సభాపతి ప్రసాద్ కుమార్‌కు సమర్పించారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నాం**

తాము బీఆర్ఎస్ పార్టీ మారలేదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని వారు తమ వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించడమే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్ సైతం దాఖలు చేశారు.

**స్పష్టమైన ఆధారాలు లేవు**

విచారణ జరిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 10 ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోనే ఉన్నట్టు స్పీకర్ వెల్లడించారు. వారు పార్టీ మారారని ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని తెలిపారు.

## 'గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి'

**హైదరబాద్:** గ్యాస్ కొరత కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణంగానే ఈ పరిస్థితి వచ్చినట్లు కనబడుతోందని, ఈ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఈ మేరకు సిలిండర్ల తీవ్ర కొరతను పరిష్కరించడానికి వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీప్ సింగ్ పూరికి లేఖ రాశారు. ఎల్పీజీ సిలిండర్ లభ్యతపై పారదర్శక సమాచారాన్ని అందించడానికి రియల్-టైమ్ పబ్లిక్ డాష్‌బోర్డ్‌ను రూపొందించాలని ఆయన సిఫార్సు చేశారు చిన్న వ్యాపారాలపై అదనపు ఆర్థిక భారాన్ని నివారించడానికి వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లపై తాత్కాలిక ధరను నిర్ణయించి దానిని అమలు చేయాలన్నారు.

## మండల ఎన్నికలకు సిద్ధం

**అదిలాబాద్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేవలం ప్రభుత్వ పాలనకే పరిమితం కాకుండా పార్టీ యంత్రాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేసే పనిలో పడింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకున్న అధిష్టానం, పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే మండల స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. పార్టీని గాడిలో పెట్టేందుకు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ స్పష్టమైన డెడ్‌లైన్లను విధించారు. మార్చి 15 నాటికి మండల అధ్యక్షుల ఎంపిక, మండల కమిటీల ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు. మార్చి 25 నాటికి మొత్తం మండల స్థాయి కమిటీల నియామక ప్రక్రియ ముగియాలి. అలాగే మార్చి 30 నాటికి గ్రామ పంచాయతీ, పట్టణ అధ్యక్షులు, వారి కమిటీల ఎంపిక పూర్తి కావాలని నిర్దేశించారు. ఈ సంస్థాగత మార్పులకు వికారాబాద్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ప్రధాన కారణంగా చెప్పొచ్చు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులతో ముఖాముఖి చర్చించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. సామాజిక అంశాలు, ప్రభుత్వ విధానాలపై నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వడం వల్ల డీసీసీ అధ్యక్షులకు తమ జిల్లాల్లో పార్టీని ఎలా నడిపించాలో ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ లభించింది. అదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పేర్కొన్నట్లుగా, ఈ శిక్షణ నాయకత్వ లక్షణాలను మెరుగుపరచడమే కాకుండా, క్షేత్రస్థాయి నాయకులతో అగ్ర నాయకత్వం నేరుగా మమేకమయ్యేలా చేసింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే కాంగ్రెస్ ప్రాథమిక లక్ష్యంగా ఈ సంస్థాగత మార్పులు, చేర్పులు చేస్తున్నట్టు సమాచారం. మండల స్థాయిలో కమిటీలు బలంగా ఉంటేనే ఓటర్లను నేరుగా చేరుకోవడం సాధ్యమవుతుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలన్నా, స్థానికంగా పార్టీ పట్టు కోల్పోకుండా ఉండాలన్నా మండల స్థాయి నాయకత్వం కీలకం. కొత్తగా నియమితులయ్యే మండల అధ్యక్షులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాల్సి ఉంటుంది. దరఖాస్తులను ఆహ్వానించి, మెరిట్ ప్రాతిపదికన ఎంపికలు జరపడం ద్వారా పార్టీలో అంతర్గత అసమ్మతిని తగ్గించాలని అధిష్టానం భావిస్తోంది. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తుండటం వల్ల పారదర్శకత పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ మండల స్థాయి పునర్వ్యవస్థీకరణ కేవలం పదవుల భర్తీ మాత్రమే కాదు. ఇది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2028 ఎన్నికలకు బలమైన పునాది వేస్తుందని అంచనా వేస్తున్నారు. కేడర్‌లో జవజీవాలు నింపడం ద్వారా ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడమే కాకుండా, అధికార పార్టీగా తన బలాన్ని నిరూపించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది.


# సంపాదకీయం

## ఇరాన్‌కు చైనా ఆయుధాల వాస్తవాలు?

త్వరలో ఇరాన్‌పై యుద్ధం ముగుస్తుందని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. అది నిజమో కాదో ఎత్తుగడో తెలియదు. సోమవారం నాడు 116 డాలర్లకు పెరిగిన బ్రెంట్ రకం ముడి చమురు ధర మంగళవారం నాడు ఇది రాసిన సమయానికి 92 డాలర్లకు తగ్గింది. ఇదే విధంగా మన స్టాక్ మార్కెట్‌లో సోమవారం నాడు రెండున్నరవేల పాయింట్ల వరకు పతనమైన సూచి మంగళవారం నాడు ఆరువందల పాయింట్లు పెరిగింది.ఎప్పుడేం జరుగుతుందో తెలియదు. యుద్ధ ప్రభావం మనమీద పడుతున్నది. పెట్రోలు, డీజిలు కొరత లేదు గానీ వంటగ్యాస్ మండుతున్నది. ఇది ఒక అంశం. ఇరాన్‌పై జరిగిన దాడి సందర్భంగా కొంతమంది చైనా ఆయుధాల పనితీరు గురించి చర్చ చేస్తున్నారు. పాకిస్తాన్, వెనెజులా తరువాత ఇరాన్‌లో కూడా అవి తుస్సుమన్నాయని చెబుతున్నారు.ఇరాన్ దగ్గర ఆయుధ నిల్వలు తగ్గి పోయినట్లు, రోజూ ప్రయోగించే క్షిపణుల సంఖ్య పడిపోయినట్లు మరికొన్ని కథనాలు. మరోవైపున దాని క్షిపణి ప్రయోగ వ్యవస్థలన్నింటినీ నాశనం చేశామని అమెరికా చెబుతోంది.ఇంకో వైపున రోజూ క్షిపణి దాడుల వార్తలు తెలిసిందే. యుద్ధ సమయాల్లో ఇలాంటి పరస్పర విరుద్ధ ప్రచారాలు సహజమే. ఇరాన్‌కు మిత్రదేశాలు అని చెబుతున్న చైనా, రష్యా దాని తరఫున యుద్ధంలోకి ఎందుకు దిగటం లేదు అని కొందరు తెలివిగా ప్రశ్నిస్తున్నామనుకుంటున్నారు. అమెరికా దాడిని అవి రెండూ ఖండించాయి. మనమూ యుద్ధంలోని మూడు దేశాలకూ మిత్రులమే కదా? మనమెందుకు యుద్ధంలో అడుగుపెట్టలేదని మోడీని ఎవరైనా ప్రశిస్తున్నారా? కనీసం ఇరాన్‌తో మాట్లాడను కూడా మాట్లాడలేదే! అనేక పశ్చిమ దేశాలు అమెరికాకు బహిరంగంగా మద్దతు ప్రకటించాయి, అవి కూడా తమ మిలిటరీలను దించలేదు. అమెరికా మిలిటరీ స్థావరాలను అనుమతించిన కారణంగా గల్ఫ్‌దేశాల మీద ఇరాన్ దాడులు జరుపుతున్నది.ప్రత్యక్ష బాధితులైన ఆ దేశాలు కూడా యుద్ధాన్ని ఎందుకు ప్రకటించటం లేదు. వాటి రక్షణకు అమెరికా చేస్తున్నదేమిటి? చెప్పేవాడు లోకువ అయితే అడిగేవాడు రెచ్చిపోతుంటాడు. కొందరు విశ్లేషకులు చెబుతున్నదేమిటి ? తాజా యుద్ధంతో ప్రధానంగా నష్టపోయేది చైనా. హోర్ముజ్ జలసంధి దిగ్బంధనంతో చమురు సరఫరా నిలిచిపోతుంది.ఇరాన్‌లో దాని పెట్టుబడులకు దెబ్బతగులుతుంది. దాని ఆయుధాలు పనికిరావని తేలినందున కొనేవారు ఉండరు. అసలు ఇరాన్‌కు చైనా ఇచ్చిన ఆయుధాల గురించి ఊహాగానాలు తప్ప నిజానిజాలను నిర్ధారణగా చెప్పటం లేదు. చైనా ఆయుధాల గురించి చెబుతున్నవి వాస్తవం కాదు అని చెబుతున్నవారూ ఉన్నారు. విమానదాడుల నుంచి రక్షణకు జనవరిలో చైనా రాడార్లను భారీ విమానంలో పంపిందన్నది ఒక వార్త. రాడార్లు పెద్దవిగా ఉన్నందున ఉపగ్రహాల నిఘా నుంచి వాటిని దాచటం కష్టం. గతంలో చైనా ఆయుధాలను సరఫరా చేసింది. ఐరాస 2007లో చేసిన తీర్మానం తరువాత వాణిజ్యం నిలిచిపోయింది. అంతకు ముందు కుదిరిన ఒప్పందాల ప్రకారం 2015వరకు సరఫరాలు కొనసాగాయి. ఇరాన్ తయారు చేస్తున్న షాహేద్ డ్రోన్ల గురించి 2022 దర్యాప్తులో తేలిన అంశం ఏమంటే ఎనభై శాతం భాగాలు పశ్చిమదేశాలు అడ్డదారుల్లో అందించినవే. ఓల్టేజ్ కన్వర్టర్లు, ఇంజన్లు మాత్రం చైనావని చెప్పారు. ఇతర దేశాల డ్రోన్లు దొరికినపుడు వాటిని పరిశీలించి అదే రకాలను ఇరాన్ స్వయంగా తయారు చేస్తున్నది. పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంలోని ఇతర దేశాలతో కూడా చైనాకు మంచి సంబంధాలే ఉన్నాయి. అవి దెబ్బతినకుండా ఉండాలంటే సమతుల్యత పాటించాలి గనుక యుద్ధ విమానాలు కావాలని ఇరాన్ వత్తిడి తెచ్చినప్పటికీ వాటిని సరఫరా చేయలేదు. అయితే చైనా ఏమి సరఫరా చేసింది.2015లో కుదిరిన ఒప్పందం ప్రకారం భూమి, అంతరిక్షంలో సమాచార సేకరణ కేంద్రాలను ఇరాన్‌లో ఏర్పాటు చేసింది.తరువాత 2021లో కుదిరిన 25 సంవత్సరాల ఒప్పందంలో కూడా వాటిని చేర్చింది.దాంతో బెయిడౌ–3 ఉపగ్రహ సేవలను అందుబాటులోకి తెచ్చింది. గతేడాది అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన 12రోజుల దాడుల సమయంలో ఇరాన్‌లోని జిపిఎస్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఆ యుద్ధం తరువాత జూన్ నెలలో పౌర, మిలిటరీ అవసరాలకు బెయిడౌ–3 మీద పూర్తిగా ఆధారపడేందుకు ఇరాన్ ఒప్పందం చేసుకుంది. బీజింగ్ కేంద్రంగా పని చేస్తున్న మిజరావిషన్ అనే ఉపగ్రహ నిఘా కంపెనీ సేవలను కూడా పొందుతున్నది. తాజా అమెరికా దాడుల సమయంలో ఇజ్రాయిల్‌లోని అవడా విమాన స్థావరంలో ఉంచిన 11 అమెరికా ఎఫ్–22 బాంబర్లు, అమెరికా యుద్ధ నౌకలు, గగనతలంలోనే ఇంధనం నింపుకొనే విమానాల వంటి వాటి చిత్రాలను, సమాచారాన్ని ఆ సంస్థ ఇరాన్‌కు అందచేయటంతో వాటిని గురిచూసి కొట్టిందని వార్తలొచ్చాయి. ఇలాంటి సమాచారం రష్యా కూడా అందచేసి ఉంటుంది. ఈ కారణంగానే ఆ రెండు దేశాలూ సమాచార మిస్తున్నాయని అమెరికా మీడియా రాసింది. ఆధునిక యుద్ధంలో ఆయుధాలతో పాటు శత్రువు కదలికలను పసిగట్టే సమాచారమూ అంతే ముఖ్యమైనది.ఈ రంగంలో అమెరికాకు ధీటుగా చైనా అనేక ఉపగ్రహాలను కలిగిఉంది. ఉక్రెయిన్– రష్యా పోరులో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు అందించిన సమాచారంతోనే ఉక్రెయిన్ అనేక దాడులు చేసి రష్యాకు నష్టం కలిగించిన సంగతి తెలిసిందే. అమెరికా బెదిరింపులతో మనదేశం ఇరాన్ చమురు కొనుగోలు నిలిపివేసింది. ఇతర దేశాలు కూడా అదే చేశాయి. ఈ పూర్వరంగంలో ఇరాన్ చమురు ఎగుమతుల్లో 80శాతం చైనాకే జరుగుతున్నాయి. ఈ మొత్తం చైనా దిగుమతుల్లో 12–15శాతమే. హోర్ముజ్ జలసంధిని ఇతర దేశాల నౌకలకు మూసివేసినప్పటికీ చైనా వాటిని మినహాయించినట్లు వార్తలు వచ్చాయి. అందువలన పరిమితంగానే చైనా ప్రభావితం అవుతుందని భావిస్తున్నారు. ఇలాంటి మినహాయింపు మనకు ఇవ్వలేదు, కారణం మనం ఇజ్రాయిల్, అమెరికా వైపు మొగ్గటమే. రెండు దేశాల మధ్య వివాదం తలెత్తినపుడు ఎవరి బలాన్ని వారు ప్రదర్శిస్తారు. ఎలాంటి క్షిపణి ప్రయోగంలేకుండానే అమెరికా ఎఫ్–35 యుద్ధ విమానాలను చైనా దెబ్బతీస్తున్నందంటూ తాజాగా ఒక విశ్లేషణ వెలువడింది.అమెరికాకు పోటీగా చైనా మరో యుద్ధాన్ని ప్రారంభించిందని చెబుతున్నారు. ప్రపంచ బలాబలాలను సమతూకం చేసేందుకు చైనా మార్చినెల ఐదున 15వ పంచవర్ష ప్రణాళికను విడుదల చేసింది. పరిశ్రమలు, సాంకేతిక పరిజ్ఞానం, విలువైన ఖనిజాల రంగంలో పురోగతికి దానిలో ప్రాధాన్యత ఇచ్చారు. అది పైకి ఆర్థిక పరమైనదిగా కనిపిస్తున్నప్పటికీ మిలిటరీ లక్ష్యాలు కూడా ఉన్నాయని చడీ చప్పుడు లేకుండా చైనా ముందుకు పోతున్నతీరును ఎవరూ పట్టించుకోవటం లేదంటూ పెట్టుబడుల విశ్లేషకుడు షనాకా అన్సెలెమ్ పెరేరా వాపోయాడు. ఐదేండ్ల కాలంలో కృత్రిమ మేథ వినియోగం ద్వారా పరిశ్రమల్లో 1.4లక్షల కోట్ల డాలర్ల మేర అదనపు ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇలా అనేక రంగాల గురించి దానిలో పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో చైనాను అడ్డుకొనేందుకు అమెరికా ఒక ఇనుపతెరను ఏర్పాటు చేసింది.ఫాక్స్‌సిలికా పేరుతో మనతో సహా అనేక దేశాలతో ఒక వ్యవస్థను రూపొందించింది. ఆధునిక చిప్స్, వాటి తయారీకి అవసరమైన యంత్రాలను అందకుండా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. చైనా రూపొందించిన పంచవర్ష ప్రణాళిక ఒక ఆర్థిక పథకం కాదు, అమెరికాతో యుద్ధ ప్రణాళిక అని పెరేరా పేర్కొన్నాడు. అమెరికా చిప్స్ చట్టం ఒక రైఫిల్ వంటిది కాగా చైనా పంచవర్ష ప్రణాళిక ఒక అమ్ముల పొది అని వర్ణించాడు.దీనిలో విలువైన ఖనిజాలు ముఖ్యమైనవి. ప్రస్తుతం ఈ రంగంలో చైనా ప్రపంచంలోనే ఆధిపత్యం వహిస్తున్నది.ఈ ఖనిజాలు విద్యుత్ వాహనాల నుంచి లక్ష్యాల మార్గదర్శనం చేసే వ్యవస్థలు, అత్యాధునిక రాడార్ల వరకు ఎంతో ముఖ్యమైనవి. అమెరికా ప్రతి ఎఫ్–35 ఆధునిక యుద్ధ విమానానికి వందల కిలోల ఖనిజాలు, లోహాలు అవసరం. ఇంజన్లు, సెన్సార్లు, ఆయుధ వ్యవస్థలు, క్షిపణి బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలకు ఇవి లేకుండా పని జరగదు. చైనా మీద అమెరికా 2018 నుంచి వాణిజ్యంతో పాటు చిప్స్ యుద్ధం కూడా చేస్తున్నది. దీనికి ప్రతిగా బీజింగ్ నూతన ఎత్తుగడలను రంగంలోకి తెచ్చింది. విలువైన ఖనిజాలు, వాటితో ఉత్పత్తుల తయారీకి అవసరమైన ముడిసరకు ఉత్పత్తిలో నైపుణ్యం సాధించి, ఇతర దేశాలకు అందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నది.వీటి దిగుమతులకు సంబంధించిన అమెరికా రక్షణశాఖ చేసుకున్న ఒప్పందాలు 2027లో ముగుస్తాయి.చైనాకు ప్రత్యామ్నాయం చూసుకోవాలంటే అమెరికాకు సంవత్సరాలు, దశాబ్దం పట్టినా ఆశ్చర్యం లేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఇరాన్ పోరులో అమెరికా పెద్ద మొత్తంలో విలువైన ఖనిజాలతో కూడిన ఆయుధాలను వినియోగిస్తున్నది.

# ప్రతిజ్ఞా పాలనలో లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసినవారెందరో.. అయితే అమర వీరుడు ఉద్ధంసింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణకాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్‌ను హతమార్చి, ఉరితాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపధ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసుకోవాలంటే 102 ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్‌లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్‌లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టంపై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్ధీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకించడం. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాల పాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్‌లోపలికి రాలేకపోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్దభవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్‌సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలాభాగ్‌లో




శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామంలో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించాడు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలాదారుగా జీవనం సాగించేవారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరాడు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉదం సింగ్ అనే పేరుని స్వీకరించాడు. మెట్రిక్యులేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియాన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డైయర్ను జెనరల్ మైకెల్ ఓ డయ్యర్ ను హతమార్చడానికి ప్రతీకారాన్ని ప్రతినబూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927న భగత్‌సింగ్ ఆదేశాల మేరకు విదేశాల నుండి తుపాకులు తెస్తూ పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పించుకుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డయ్యర్‌ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్సరాల తరువాత "మార్చి 1940 మార్చి 13 న" లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండగానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి తను చంపిన కారణాన్ని నిర్భయంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 న, ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ , అతను మరణశిక్ష విధించాడు జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ లోని పెంటన్ విల్లే జైలులో ఉరి తీసారు. అలా ఉధం సింగ్ ప్రతిజ్ఞను నెరవేర్చుకుని అమరుడైనాడు

# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు. రామకృష్ణరావు విళంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్లండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు.1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్దత కల్పించారు. 1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్య మంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం,



మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు.ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే. అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది. మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్కృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి. పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం–మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చుయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్‌గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వాఙ్మయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు.ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది.1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన హెచ్చరిక

**అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు**
**ఇసుక డంపింగ్ లపై కేసు నమోదు చేయాలని సూచన**
**కలెక్టర్ బాధావత్ సంతోష్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ బాధావత్ సంతోష్ నాయక్,కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ నాయక్

ఇసుక తవ్వకాలు, రవాణా, ప్రభుత్వ ఆదాయం పెంపుపై సమగ్ర చర్చఇసుక బుకింగ్ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.మన ఇసుక వాహనం యాప్ ద్వారానే బుకింగ్ చేయాలని సూచన ఆఫ్‌లైన్ బుకింగ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ విధానంతో పారదర్శకత పెరిగి ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం వస్తుందని కలెక్టర్ వ్యాఖ్యానించారు. వంగూరు మండలం జాజాల గ్రామంలో పట్టా భూమిలో ఇసుక తవ్వకాలకు



అనుమతి ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలో కూడా ఇసుక తవ్వకాలకు అనుమతి పర్యావరణ అనుమతుల మేరకు ఇసుక రీతులను నిర్వహించాలని ఆదేశం తెలంగాణ మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారానే ఇసుక తరలింపు సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో మహబూబ్ నగర్ జిల్లా ఐజ మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ఈడిగ లచ్చ గౌడ్ తన పర్సును పోగొట్టుకున్నాడు అందులో 5000 రూపాయలతో పాటు తన ఆధార్ డ్రైవింగ్ లైసెన్సు పాన్ కార్డు ఓటర్ ఐడి కార్డు ఉన్నాయి ఈ పర్సు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ కు దొరకడంతో వెంటనే పర్సు నా దగ్గర ఉందని వెంటనే వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేశాడు బాధితుడు లచ్చ గౌడ్ మండల కేంద్రానికి విచ్చేసి భరత్ గౌడ్ ను సంప్రదించి దొరికిన పర్సును లచ్చ గౌడ్ కు అందజేశారు పోయిందన్న పర్సును మళ్ళీ తనకు అందించిన భరత్ గౌడ్ కు లచ్చ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వం చాటుకున్న భరత్ గౌడును పలువురు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో, బడక రామకృష్ణ, బజ్జ కోటి, మట్ట శేఖర్, భయ్యా మధు, పుట్ట శివ,

## విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ




**. అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధమవ్వడానికి అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేసిన కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఎస్ రాయికోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. శ్రీనివాస్ ( ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ) ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు తమ వార్షిక పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా రాయడానికి ఈ ఎగ్జామ్ ప్యాడ్‌లు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుపై మరింత దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని, తమ పాఠశాలలకూ మండలానికీ మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాయికోడ్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఎస్ ఎస్ సి విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్‌లను అందజేయడం ద్వారా విద్యార్థులలో ఉత్సాహం పెరిగిందని, ఈ కార్యక్రమం వారికి పరీక్షల సమయంలో ఎంతో సహాయపడుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మంచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతికి బి. శ్రీనివాస్ సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

## వ్యాధి నిరోధక టీకాలతో జీవాలకు వ్యాధులు దూరం..

**కోటగిరి మండల పశువైద్యాధికారి సురేష్ కుమార్**

**కోటగిరి :** పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు చేయిస్తే మూగ జీవాలకు వ్యాధులు దరి చేరవని కోటగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఎస్సీ సమాజ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి



**గాంధీ భవన్‌లో ఎస్సీ సెల్ చైర్మన్‌గా కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతల స్వీకారం**
**కార్యక్రమానికి మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి హాజరు**

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):**

ఎస్సీ సమాజం అన్ని రంగాల్లో న్యాయం సాధించేందుకు నాయకులు ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం గాంధీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎస్సీ సెల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కవ్వంపల్లి సత్యనారాయణపై పెద్ద బాధ్యత ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని సమాజ అభివృద్ధి దిశగా వినియోగించుకుని దళితుల పురోగతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎస్సీలకు వారి జనాభాకు అనుగుణంగా వ్యాపారాలు, కాంట్రాక్టులు మరియు ఇతర రంగాల్లో అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. సమాన అవకాశాలు, ఆర్థికాభివృద్ధి ద్వారానే దళితులపై ఉన్న వివక్షను పూర్తిగా తొలగించగలమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ దళితుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కార్పొరేషన్లు మరియు ఇతర సంస్థల్లో దళితులకు మరిన్ని అవకాశాలు దక్కేలా ఎస్సీ నాయకులు ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాలనీల సర్వతోముఖాభివృద్ధికి కృషి

**కాప్రా :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్నీ కాలనీల సర్వతోముఖాభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రాడివిజన్ పరిధిలోని తిరుమల శివపురికాలనీలో రూ.1 కోటి 48 లక్షల 50వేల వ్యయంతో చేపట్టే బీ.టీ. రోడ్డు నిర్మాణం పనులు, శాలివాహన కాలనీలో రూ.95లక్షల వ్యయంతో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులు, సీఎస్ నగర్‌లో రూ.30లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణం పనుల (మొత్తం రూ.2కోట్ల73లక్షల యాభైవేలు)కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను దశల వారీగా పరిష్కరించి, ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు, మంచిగా పరీక్షలు రాశి అందరూ ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనంతరం 10 వ. తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు, దాత వానరాశి వెంకటేష్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ, చేసినరు. కార్యక్రమంలో, తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జెడ్పి కోఆప్షన్ ముజిబర్ రహ్మాన్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, యువ నాయకుడు వానరాసి వెంకటేష్, వార్డ్ సభ్యులు ఎం.డి. సుభాన్ , రిపోర్టర్ లు సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్, జి విజయ్ కుమార్ యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాఠశాలప్రధానోపాధ్యాయుడు నసీమ సుల్తానా, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులు




**జనగామ 6వ డివిజన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామగుండం జనగామ 6వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. మార్చి 6 నుంచి జూన్ 24 వరకు కొనసాగనున్న ఈ ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో విభాగాధికారి సంతోష్, బిల్లుల వసూలుదారు రవి, అనుబంధ నర్సు మిడ్‌వైఫ్ రమాదేవి, గ్రామ పెద్దలు బొడ్డు మహేందర్, ఆర్కే నేత, జనగామ సంతోష్, మేకల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేమ నరేందర్ రెడ్డికి అభినందనలు

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):** రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేమ నరేందర్ రెడ్డి కు పలు వర్గాల నాయకులు అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో అనుభవం, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి రాజ్యసభలో రాష్ట్ర ప్రజల సమస్యలను సమర్థంగా ప్రస్తావిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు లభించిన ఈ గౌరవం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో ఆయన మరింతగా ముందుకు సాగాలని, ప్రజలకు సేవ చేయడానికి ఈ అవకాశం మరింత ఉపయోగపడాలని నాయకులు ఆకాంక్షించారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆందోళనలకు సిద్ధం కావాలి

**సింగరేణి కార్మికులకు కొరిమి రాజ్‌కుమార్ పిలుపు**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం కావాలని కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్--ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాలంలో సింగరేణి కొలియరీస్ కంపెనీ లిమిటెడ్ కు ప్రభుత్వ మద్దతు లభించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత ప్రభుత్వాల రాజకీయ జోక్యం పెరగడంతో సంస్థకు సంబంధించిన రూ.51 వేల కోట్ల బకాయిలు 13 సంవత్సరాలుగా చెల్లించకుండా ఉండటం వల్ల సంస్థ ఆర్థికంగా దెబ్బతిన్నదని విమర్శించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండేళ్లు గడిచినా కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యాయని ఆరోపించారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో కొన్ని సమస్యలను అంగీకరించినప్పటికీ ఇప్పటివరకు వాటి అమలుకు సంబంధించిన సర్క్యులర్లు జారీ చేయలేదని




అన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసులు, సొంత ఇంటి పథకం, పెర్క్స్‌పై ఆదాయపన్ను సమస్య, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించడం వంటి అంశాలను పరిష్కరించాలని కోరినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లాగౌడ్, వై.వి.రావు, కేంద్ర కార్యదర్శులు కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగ.. మీటర్లు గిరగిర..

దంచికొడుతున్న సూర్యుడు
మార్చి మొదట్లోనే 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు
తీవ్రమవుతున్న ఎండలు.. తిరుగుతున్న మీటర్లు
ఉమ్మడి జిల్లాలో పెరిగిన విద్యుత్ వినియోగం
రోజూ 19.38 మిలియన్ యూనిట్ల వాడకం
రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం



**ఖలీల్‌వాడి/కామారెడ్డి :** వేసవి ఆరంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. 38 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఒక్కసారిగా విద్యుత్ వినియోగం పెరగడంతో మీటర్లు గిరగిరా తిరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో రోజురోజుకూ కరెంట్ వాడకం భారీగా పెరుగుతున్నది. రోజుకు సగటున 19.38 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే, ఏప్రిల్, మే మాసాల్లో ఎండల తీవ్రత, కరెంట్ వినియోగం ఏ స్థాయికి చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. నిజామాబాద్ జిల్లాలో గృహ కనెక్షన్లు 5.52 లక్షలు, 1.90 లక్షల వ్యవసాయ, 94 వేల వాణిజ్య కనెక్షన్లు కలుపుకుని మొత్తం 8.41 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పుడే విద్యుత్ వినియోగం ఇంతలా పెరుగుతున్న తరుణంలో వచ్చే రోజుల్లో కోతలు మొదలయ్యే అవకాశముందని భావిస్తున్నారు.

**నిజామాబాద్‌లో 12 ఎం.యూ. వాడకం**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొద్దిరోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. సగటున 37-38 డిగ్రీల దాకా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు, వరి పొలాలు ప్రస్తుతం పొట్ట దశలో ఉండడంతో నీరు అధికంగా పెట్టాల్సి వస్తున్నది. అటు కూలర్లు, ఏసీలు ఆన్ కావడం, ఇటు వ్యవసాయ పంపుసెట్ల వాడకం పెరగడంతో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగి పోయింది. నిజామాబాద్ జిల్లాలో రోజూ సరాసరి 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతున్నట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. గత నెల 25న 1,018 మిలియన్ యూనిట్ల మేర వినియోగిస్తే, అదే గత వారం (మార్చి 4వ తేదీన) 1,258 మిలియన్ యూనిట్లకు విద్యుత్ వినియోగం పెరిగింది. అంటే వారం వ్యవధిలోనే 2.40 మిలియన్ యూనిట్ల మేర వినియోగం పెరగడం గమనార్హం. జనవరిలో వినియోగించిన కరెంట్ కంటే ఫిబ్రవరిలో 8.91 మి.యూనిట్ల మేర పెరిగింది.

**కామారెడ్డిలో..**

కామారెడ్డి జిల్లాలోనూ విద్యుత్ వినియోగం పెరిగి పోయింది. ప్రతి రోజూ 7.38 మిలియన్ యూనిట్లు ఖర్చవుతున్నది. ఇందులో వ్యవసాయానికి అత్యధికంగా 3.9 మిలియన్ యూనిట్లు కాగా, గృహ, కమర్షియల్ అవసరాలకు 2.3 మిలియన్ యూనిట్లు వినియోగిస్తున్నారు. జిల్లాలో 3.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా 2.61 లక్షల ఎకరాల్లో వరి పంట సాగవుతున్నది. ప్రస్తుతం పొట్ట దశలో ఉండడంతో నీరు అధికంగా పెట్టాల్సిన తరుణంలో పంపుసెట్లు నిరంతరం నడుస్తున్నాయి. దీంతో విద్యుత్ వాడకం పెరిగింది. కామారెడ్డి జిల్లాలో 1.70 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 132 సబ్‌స్టేషన్ల పరిధిల్లో 29,470 ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడుతుండడంతో అవి కాలిపోతున్నాయి. వ్యవసాయానికి మార్చి నెల చివరి నెల కావడంతో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్నదని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి, వాటి పనితీరును పరిశీలిస్తున్నారు.

**రికార్డు స్థాయిలో పంటల సాగు...**


ఉమ్మడి జిల్లాలో యాసంగి పంటల సాగు భారీగా పెరిగింది. నిజామాబాద్ జిల్లాలో వరి పంట 4.90 లక్షల ఎకరాల్లో సాగైనట్లు అధికారులు చెబుతున్నారు. మక్క కూడా 32 వేల ఎకరాల్లో, ఇతర పంటలు కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగులో ఉన్నట్లు పేర్కొంటున్నారు. అయితే, జిల్లాలో బోర్లపై ఎక్కువగా ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది

**విద్యుత్ వినియోగం పెరిగింది**

గతేడాది అధిక వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. ఈ నెలలోనే అత్యధికంగా కరెంట్ వాడకం పెరిగే అవకాశం ఉన్నది. ఏప్రిల్ నుంచి వ్యవసాయ విద్యుత్ వినియోగం కొంత తగ్గే అవకాశం ఉన్నది.

# ఆటో గ్యాస్.. బ్లాక్ దందా

నగరంలో బెంబేలెత్తిస్తున్న పెట్రోల్, గ్యాస్ బంక్‌లు
రూ.63 ధర.. వందకు పైగా వసూలు
ఇష్టానుసారంగా బంక్ నిర్వాహకుల తీరు
కృత్రిమ ఇంధన కొరతసృష్టించి.. నో స్టాక్ బోర్డులు
కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



నగరంలో వాహన ఎల్‌పీజీ గ్యాస్ ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. యుద్ధ ప్రభావంతో ఇరాన్ దిగుమతులు నిలిచిపోయాయి. అయితే ఇప్పటి వరకు గ్యాస్ కొరత లేనప్పటికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ బంక్‌లు కృత్రిమంగా కొరత సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం ఇంధన వినియోగంపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో బంక్ నిర్వాహకులు ఇష్టానుసారంగా రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎల్‌పీజీ ధర రూ.63 ఉండగా ఇప్పుడు 101 వరకు వసూలు చేస్తున్నారు. అదేంటని అడిగితే తమను ఎవరూ అడిగేవారు లేరంటూ ఎదురుదాడికి దిగుతున్నారని ఆటో డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సరఫరా ఆగిపోతుందని బంక్ యాజమాన్యాలు బెంబేలిత్తిస్తుండటంతో ఆటో వాలాలు అవసరానికి మించి గ్యాస్ ఫిల్ చేయిస్తున్నారు. దీంతో బుధవారం నగరవ్యాప్తంగా గ్యాస్ బంక్‌ల వద్ద ఆటోల భారీ క్యూ కొనసాగింది.

సిటీలో బంక్ నిర్వాహకులు కృత్రిమ ఇంధన కొరత సృష్టించడంలో భాగంగానే చాలా ఎల్‌పీజీ, సీఎన్‌జీ బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డు పెట్టారని ఆటో డ్రైవర్లు వాపోయారు. నో స్టాక్ బోర్డులను చూసిన వాహనదారులు హైరానా చెంది వాళ్లడిగినంత ధర చెల్లిస్తారని బ్లాక్ మార్కెట్‌కు తెరలేపారు. ఒక్కసారిగా రూ.30 నుంచి 40 రూపాయలు పెంచడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంక్ మోసాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్, దిల్‌షుక్‌నగర్, అమీర్‌పేట్, సనత్‌నగర్, ఎల్బీనగర్, మెహిదీపట్నం బంక్‌ల వద్ద ఆటోలు ఎల్‌పీజీ, సీఎన్‌జీ కోసం భారీగా క్యూ అయ్యాయి. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 460 పైగా పెట్రోల్ బంకులు ఉండగా, అందులో 95 స్టేషన్లలో గ్యాస్ పంపులు అందుబాటులో ఉన్నాయి. మరో 35 కేంద్రాల్లో నేచురల్ గ్యాస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. మూడు ప్రధాన ఆయిల్ కంపెనీలకు చెందిన బంకులతో పాటు టోటల్, రిలయన్స్ బంకులు సైతం ఉన్నాయి.తెలంగాణ వార్తలు

**నెరవేరని రేవంత్ సర్కార్ హామీ**

రేవంత్ సర్కార్ ఆటోవాలాలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తానన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదు. దీంతో ఆటో డ్రైవర్లు మానసికంగా కుంగిపోతున్నారు. 200 మందికిపైగా ఆత్మహత్యలు చేసుకున్నారు. తమ సంక్షేమం కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. ఇలాంటి తరుణంలో మళ్లీ వారు కోలుకోలేని విధంగా ఇంధన ధరలు పెరగడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు భరించలేమని చాలా మంది గ్యాస్ బండ్లు నడుపుకుంటున్నారు. పెట్రోల్, డీజిల్ కంటే సీఎన్ జీ, ఆటో గ్యాస్ తో నడిచే వాహనాలు మైలేజీ అధికంగా ఇస్తుండటమే కారణం. పెట్రోల్, డీజిల్ లీటర్ కు 15 నుంచి 20 కిలో మీటర్ల వరకు మైలేజీ ఇస్తే సీఎన్ జీ, ఆటో గ్యాస్, ఎల్పీజీ కిలో ఒకంటికి 22 నుంచి 28 కిలో మీటర్ల వరకు మైలేజీ వస్తుంది. ప్రస్తుతం మారెట్ లో పెట్రోల్, డీజిల్ బంకులతో పాటు ఆటో గ్యాస్, సీఎన్ జీ, లిక్విడ్ గ్యాస్ కేంద్రాలు వేర్వేరుగా ఉన్నాయి.

**రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ ధరలను అదుపు చేయకుండా చోద్యం చూస్తున్నది. రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలి. ఉచిత బస్సుతో గిరాకీ లేక మైలేజీ ఎక్కువగా వస్తున్నదని బండ్లను నడుపుకొంటుంటే వాటి ధరలను సైతం రూ. 30 వరకు పెంచారు. యథేచ్ఛగా బంక్‌లు అక్రమాలకు పాల్పడితే కనీసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రిని చాలా సార్లు కలిసినా.. ఫలితం లేదు. ప్రభుత్వ జీవో లేకుండా వసూలు చేస్తున్న ఆయిల్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణిలో
# ఆందోళనలకు సిద్ధం కావాలి

**గోదావరిఖని :** సింగరేణి లో రాజకీయ జోక్యం తో రూ.51 వేల కోట్ల బకాయిలను సంవత్సరాలు దాటిన చెల్లించకుండా సంస్థ ను దివాలా తీయించారని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందున గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా యాజమాన్యం కొన్ని సమస్యల ను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించి ఇంత వరకు వాటిపై అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఈ క్రమంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగిందని, వాటిని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వైవీ రావు, కేంద్ర కార్యదర్శులు కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ గౌస్, ఆకునూరి శంకరయ్య, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి మొగిళి, దోరగండ్ల మల్లయ్య, ఏవీఎస్ ప్రకాశ్, వినయ్ కుమార్, దేవేందర్ రెడ్డి, ఏ రవికుమార్, పడాల కనకరాజు, గంగారపు చంద్రయ్య, చెప్యాల మహేందర్ రావు, ఎజ్జ రాజయ్య, కల్వల జగన్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జగ్జీవన్ రాం విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి

**పూలమాలలు వేయడంలో ప్రమాదం ఉందంటూ విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):**

పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసేందుకు సరైన మెట్లు లేకపోవడంతో ప్రజలు ప్రతి సంవత్సరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహనీయుల ఆశయ సాధన సంఘం (ఎంఏఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం తెలిపారు. విగ్రహానికి పూలమాలలు వేసే సమయంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం జిల్లా కలెక్టర్ మెట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్ రాం విగ్రహానికి ఐరన్‌తో శాశ్వత మెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ అధికారులను ఆయన కోరారు. ఏప్రిల్ నెలలో జరిగే బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలకు ముందు మెట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి రమేశ్ పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ



**కన్నాల గ్రామంలో సేవా కార్యక్రమం**

**అగ్నిధార న్యూస్ ,(కన్నాల):**

పెళ్లిరోజు సందర్భంగా పేదలకు సహాయం చేస్తూ ఆదర్శంగా నిలిచారు ఓ దంపతులు. కన్నాల గ్రామంలో 1వ వార్డ్ మెంబర్ బుజ్జక్క ఏ కాసర్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. కే ఎఫ్ టి శంకర్--విజయ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 65 కిలోల బియ్యాన్ని ప్రతి కుటుంబానికి ఐదు కిలోల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, సాధారణంగా పెళ్లిరోజును కుటుంబ సభ్యులతో లేదా దేవాలయంలో పూజలు చేసుకుంటూ జరుపుకుంటారని అన్నారు. అయితే శంకర్--విజయ దంపతులు పూజలతో పాటు పేదలకు సహాయం చేయడం గొప్ప విషయం అని కొనియాడారు."ప్రార్థించే పెదవులకంటే సాయం చేసే చేతులే మిన్న" అన్న భావనతో ఈ దంపతులు సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి మనసున్న వారు లక్షల్లో ఒక్కరే ఉంటారని పేర్కొన్నారు. భగవంతుడు ఆ దంపతులకు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేద కుటుంబాలు తమకు సహాయం చేసిన శంకర్--విజయ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మూడో రోజు కొనసాగిన రైతు ఆగమయ్య ఆందోళన..



**సంఘీభావం తెలిపిన పలు పార్టీల నాయకులు**

**తుర్కయంజాల్ :** తొర్రూర్ డివిజన్ పరిధిలోని కొహెడ రెవెన్యూ సర్వే నంబర్ 167/1లో ఇంటిగ్రేటేడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఏర్పాటును నిరసిస్తూ రైతు బుడ్డ ఆగమయ్య చేపడుతున్న ఆందోళన మూడవ రోజు కోనసాగింది. కొహెడకు చెందిన రైతు బుడ్డ ఆగమయ్యకు చెందిన సుమారు 4 ఎకరాల భూమిలో ఇంటిగ్రేటేడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం గత 100 సంవత్సరాలుగా ఆగమయ్య కుటుంబ సభ్యులు వ్యవసాయం చేస్తూన్న భూమిని ఆధినంలోకి తీసుకున్నారు. అయితే తనకు నష్టపరిహారంతో పాటుగా ఎకరాలకు 500 గజాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ రైతు ఆగమయ్య గత రెండు రోజులుగా భూమి వద్ద కొహెడ జేఏసీ నాయకులతో కలిసి ఆందోళన చేపడుతున్నారు. గురువారం పలు పార్టీలకు చెందిన నాయకులు ఆగమయ్యకు మద్దతు తెలిపారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తామని అన్నారు. అనంతరం సీపీఎం పార్టీ నాయకులు డి.కిషన్ ఆధ్వర్యంలో రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొహెడ జేఏసీ నాయకులు కందాళ బలదేవరెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, బుడ్డ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో కార్మికులను ఇష్టానుసారంగా తొలగిస్తున్నారని ఆది శ్రీనివాస్ ఇంటి ఎదుట నిరసన



**వేములవాడ :** గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులను ఇష్టానుసా ఇటీవలే కొత్తగా వచ్చిన పాలకవర్గాలు తొలగిస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి పేర్కొన్నారు. పంచా యతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్య లను పరిష్కరించాలని వేములవాడ నియోజకవర్గ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు గురువారం వేములవాడ మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం వరకు సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కల ప్రకారం కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే పాలకవర్గాలు చేపట్టిన పంచాయతీలలో ఇష్టానుసారంగా కార్మికులను తొలగిస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను కూడా వెంటనే విడుదల చేయడమే కాకుండా పది లక్షల ఆరోగ్య భద్రతను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు నరసయ్య, మహేష్, శ్రీధర్, అశోక్ తోపాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## బిజినెస్

### ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా ముకేశ్ అంబానీ




40వ వార్షిక ప్రపంచ కుబేరుల జాబితాను అమెరికన్ బిజినెస్ మ్యాగజైన్ 'ఫోర్బ్స్' విడుదల చేసింది. ఈ ఏడాది భారత్ నుంచి బిలియనీర్ల సంఖ్య భారీగా పెరగడం విశేషం. గతేడాది భారత్ నుండి 205 మంది ఉండగా, ఈసారి ఆ సంఖ్య 229కి చేరింది. ఇందులో 30 మంది కొత్తగా ఈ క్లబ్‌లో చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 9,970 కోట్ల డాలర్ల సంపదతో భారత్, ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా తన పీఠాన్ని పదిలం చేసుకున్నారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆయన 21వ స్థానంలో నిలిచారు. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ 6,380 కోట్ల డాలర్ల నికర ఆస్తితో దేశంలో రెండో స్థానంలో ఉన్నారు. ఇక మహిళల విషయానికొస్తే ఓపీ జిందాల్ గ్రూప్ చైర్మన్ సావిత్రి జిందాల్ 3,910 కోట్ల డాలర్ల ఆస్తితో దేశంలోనే అత్యంత ధనిక మహిళగా నిలిచారు.

### ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి విలువ.. డాలర్‌తో పోలిస్తే రూ.92.35కు పతనం



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా భారత ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ తగిలింది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇవాళ ఫారెక్స్ మార్కెట్ ప్రారంభం నుండే ఒత్తిడికి లోనైన రూపాయి, అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఏకంగా రూ. 92.35 వద్దకు చేరుకుని రికార్డు స్థాయి పతనాన్ని నమోదు చేసింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న చమురు సంక్షోభం (రాతిశ్రీ అతీతిబతిబ) రూపాయి పతనానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతుండటంతో, భారత్ తన దిగుమతుల కోసం భారీగా డాలర్లను వెచ్చించాల్సి వస్తోంది. దీనివల్ల డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయి విలువ భారీగా క్షీణించింది. చమురుతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, యంత్రాలు, ఇతర దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు గణనీయంగా పెరగనున్నాయి. మరోవైపు రూపాయి బలహీనపడటంతో రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఈ తాజా పరిణామం సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టనుంది.

# ఏఐ మౌలిక వసతులకు లక్షల కోట్ల డాలర్లు!




మానవ చరిత్రలోనే అతిపెద్ద మౌలిక సదుపాయాల నిర్మాణానికి కృత్రిమ మేధ (ఏఐ) నాంది పలుకుతోందని, ఇందుకు లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు అవసరమని, నైపుణ్యం కలిగిన బ్లూకాలర్ సిబ్బందికి (కార్మికుల) భారీ డిమాండ్ ఏర్పడుతుందని ఎన్‌విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ అన్నారు. ఏఐ అనేది ఒక అప్లికేషన్ లేదా మోడల్‌గా ఉండే స్థాయిని దాటి.. విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఒక తప్పనిసరి మౌలిక సదుపాయంగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. 'మనం ఈ నిర్మాణాన్ని ఇప్పుడే ప్రారంభించాం. ఇప్పటికి కొన్ని వందల బిలియన్ డాలర్లు మాత్రమే ఈ రంగంలోకి వచ్చాయి. ఇంకా లక్షల కోట్ల డాలర్లతో మౌలిక సదుపాయాలు నిర్మించాల్సి ఉంది. ప్రపంచవ్యాప్తంగా చిప్ ఫ్యాక్టరీలు, కంప్యూటర్ అసెంబ్లీ ప్లాంట్లు, ఏఐ ఫ్యాక్టరీల నిర్మాణాన్ని మనం చూస్తున్నాం' అని హువాంగ్ తెలిపారు. ఏఐను ఇంధనం, చిప్స్, మౌలిక సదుపాయాలు, మోడల్స్, అప్లికేషన్స్‌తో కూడిన 'ఫైవ్ లేయర్ కేక్'గా హువాంగ్ అభివర్ణించారు. సంప్రదాయ సాంకేతిక రంగానికి వెలుపల ఈ భారీ పారిశ్రామిక మార్పు, గణనీయ సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టిస్తుందని హువాంగ్ స్పష్టం చేశారు. ఏఐ ఫ్యాక్టరీలకు ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, పైప్ ఫిట్టర్లు, స్టీల్ వర్కర్లు, నెట్‌వర్క్ టెక్నీషియన్లు, ఇన్‌స్టాలర్‌లు, ఆపరేటర్లు అవసరమని తెలిపారు. ఇవి నైపుణ్యం కలిగిన, మంచి వేతనం ఇచ్చే ఉద్యోగాలని, వీటికి ఎంతో కొరత ఉందన్నారు. ఈ మార్పుల్లో భాగస్వామ్యం కావడానికి కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

### అమెరికాలో రిలయన్స్ భారీ పెట్టుబడి




దేశీయ అతిపెద్ద సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ అమెరికాలో భారీ పెట్టుబడి పెట్టనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్లే పోర్ట్‌లో 50 ఏళ్లలోనే మొట్టమొదటి కొత్త చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్మించడంలో భాగస్వామిగా ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం 300 బిలియన్ డాలర్ల ఒప్పందం ఖరారైనట్టు ఆయన స్పష్టం చేశారు. కొత్త శుద్ధి కర్మాగారం ద్వారా అమెరికాలో ఇంధన ఉత్పత్తి పెరగడంతో పాటు జాతీయ భద్రతను పటిష్టం చేస్తుందని ట్రంప్ చెప్పారు. ఇందులో భారత్‌కు చెందిన రిలయన్స్ సంస్థ పెట్టుబడులు పెట్టినందుకు ధన్యవాదాలు చెబుతున్నట్టు వెల్లడించారు. కొత్త రిఫైనరీ ఏర్పాటు ద్వారా వేలాది ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఆర్థికవ్యవస్థకు భారీ లాభాలు వస్తాయి. ముఖ్యంగా అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు తక్కువ పన్నులు ఆఫర్ లాంటి అమెరికా ఫస్ట్ విధానాలతోనే సాధ్యమైందని ట్రంప్ వివరించారు. అంతేకాకుండా ఈ చమురు శుద్ధి కర్మాగారం ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన రిఫైనరీగా ఉంటుందని, ఇతర దేశాలకు ఎగుమతులు చేసేందుకు కూడా ఉపయోగపడుతుందని ట్రంప్ పేర్కొన్నారు.

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



గోల్డ్ లవర్స్‌కు భారీ ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా కిందికి దిగివచ్చాయి. ఈ మేరకు ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నేడు 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర 10 గ్రాములపై రూ.1,090 తగ్గింది. దీంతో ప్రస్తుతం ధర రూ.1,62,220 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, సాధారణంగా ఆభరణాల తయారీకి వాడే 22 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగా పడిపోయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై రూ.1,000 తగ్గి, ప్రస్తుతం రూ.1,48,700 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం కంటే వెండి ధరలో భారీ మార్పు కనిపించింది. కేజీ వెండిపై ఏకంగా రూ.10 వేల మేర ధర తగ్గడం విశేషం. దీంతో మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 2,90,000 కి చేరింది. హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, వరంగల్ వంటి ప్రాంతాల్లో కూడా ఇవే ధరలు దాదాపుగా అమల్లో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, రూపాయి విలువలో మార్పుల కారణంగానే బంగారం, వెండి ధరలు భారీగా తగ్గినట్లుగా మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వైభవ్‌కు ఏ జట్టులోనైనా చోటు.. అతడిని ఎందుకు సెలక్ట్ చేయట్లేదు?



టీ20 ప్రపంచకప్ టోర్నీలో తిరుగులేని జట్టుగా టీమిండియా ఆధిపత్యం కొనసాగిస్తోంది. రోహిత్ శర్మ సారథ్యంలో 2024లో చాంపియన్‌గా నిలిచిన భారత్.. తాజాగా సూర్య కుమార్ కెప్టెన్సీలో సొంతగడ్డపై 2026 టైటిల్ గెలిచింది. ఈ రెండు సీజన్లలో కలిపి మొత్తంగా 17 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా ఏకంగా 16 గెలిచింది. వరుసగా రెండోసారి పొట్టి క్రికెట్ వరల్డ్‌కప్ ట్రోఫీ గెలిచిన ఏకైక జట్టుగానూ చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ఫార్మాట్లో భారత్‌కు రెండు జట్లు ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డాడు.

**రెండు జట్లు ఉంటే**

"ఒకవేళ బుమ్రా ఫిట్‌గా ఉండి.. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ కూడా అందుబాటులో ఉంటే భారత్ మరో జట్టు ఏర్పాటు చేసుకోవచ్చు. టీ20 ప్రపంచకప్ ఆడేందుకు ఓ జట్టు ఉండాలి. నిజానికి కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్ వంటి వాళ్లకు టీ20 ఫార్మాట్లో అవకాశాలే రావడం లేదు.

**అతడిని ఎందుకు సెలక్ట్ చేయట్లేదు**

ఇక వైభవ్ సూర్యవంశీ.. ప్రపంచంలోని ఏ జట్టులోనైనా సరే అతడికి చోటు ఉంటుంది. శ్రేయస్ అయ్యర్ విషయాని?కి వస్తే.. ఇప్పటికీ అతడు భారత టీ20 జట్టులోకి రాలేకపోతున్నాడు. అతడికి అసలు ఎందుకు అవకాశాలు ఇవ్వడం లేదో నాకైతే ఇంత వరకు అర్థం కావడమే లేదు. అయ్యర్ విషయంలో యాజమాన్యం వైఖరి నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇక బౌలర్ల విషయానికొస్తే ప్రసిద్ కృష్ణ, కుల్దీప్ యాదవ్‌లకు కూడా టీ20లలో ఆడే అవకాశం రావడం లేదు. లెక్కకు మిక్కిలి ఆప్షన్లు ఉన్నాయి కాబట్టి భారత్ రెండు టీ20 జట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది" అని గంగూలీ రెవ్‌స్పోర్ట్స్‌తో పేర్కొన్నాడు.

**విజయవంతమైన కెప్టెన్, ఆటగాడిగా**

కాగా శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో విజయవంతమైన కెప్టెన్, ఆటగాడిగా కొనసాగుతున్నాడు. 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా టైటిల్ గెలిచిన అయ్యర్.. గతేడాది పంజాబ్ కింగ్స్ సారథిగా జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఇక ఈ రెండు సీజన్లలో కలిపి ఏకంగా దాదాపు 950 పరుగులు సాధించాడు. అయితే, టీ20 జట్టులో ఖాళీ లేకపోవడం వల్లే శ్రేయస్ అయ్యర్‌కు చోటు ఇవ్వలేకపోతున్నామని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

### శాంసన్ కాదు.. అతడే అందుకు అర్హుడు: డివిలియర్స్



సొంతగడ్డపై జరిగిన టీ20 ప్రపంచకప్‌ను భారత జట్టు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి టీమిండియా వరుసగా రెండోసారి పొట్టి ప్రపంచకప్ టైటిల్‌ను ముద్దాడింది. ఈ చారిత్రత్మక విజయంలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌ది కీలక పాత్ర. వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌తో పాటు సెమీస్, ఫైనల్లోనూ సంజూ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. టోర్నీ ఆరంభంలో తుది జట్టులోనే లేకపోయిన శాంసన్.. ఆ తర్వాత వరుస మ్యాచ్‌లలో సంచలన ప్రదర్శనలతో జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఈ కేరళ వికెట్ కీపర్ కేవలం ఐదు మ్యాచ్‌లలోనే 321 పరుగులు చేశాడు. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఐసీసీ శాంసన్‌ను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఏబీ డివిలియర్స్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ అవార్డుకు సంజూ కంటే జస్ప్రీత్ బుమ్రా మరింత అర్హుడని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఈ మెగా ఈవెంట్‌లో బుమ్రా కూడా సంచలన ప్రదర్శన కనబరిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో బుమ్రా తన అద్భుత బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కివీస్‌తో జరిగిన ఫైనల్లోనూ బుమ్రా బంతితో మ్యాజిక్ చేశాడు. నాలుగు వికెట్లు పడగొట్టి భారత్ విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 14 వికెట్లు పడగొట్టి వరుణ్ చక్రవర్తితో కలిసి సంయుక్తంగా టాప్ వికెట్ టేకర్‌గా బుమ్రా నిలిచాడు. ఈ నేపథ్యంలోనే బుమ్రా ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపిక చేసి ఉంటే బాగుండేదని ఏబీడీ అన్నాడు. "సంజూ శాంసన్, బుమ్రాలో ఎవరు ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ అన్నది నిర్ణయించడం చాలా కష్టం.

## స్పోర్ట్స్

### అసాధ్యం సుసాధ్యమైన రోజు!



క్రికెట్ చరిత్రలో కొన్ని మ్యాచ్‌లు చిరకాలం గుర్తుండిపోతాయి. రెండు కొదమసింహాలు ఒకటిని మించి మరొకటి తలపడితే వచ్చే మజా ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే విధంగా క్రికెట్ అభిమానులను సైతం ఆద్యంతం మునివేళ్లపై నిలబెట్టిన మ్యాచ్ కూడా ఒకటి ఉంది. ఆఖరిదాకా నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పోరులో విజయం ఎవరిదన్నది పక్కనబెడితే అభిమానులకు మాత్రం చెప్పలేనంత జోష్‌ను ఇచ్చింది. అదే మార్చి 12, 2006లో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరిగిన వన్డే మ్యాచ్. టీ20లు పెద్దగా ప్రాచుర్యంలోకి రాకపోవడంతో మ్యాచ్‌లన్నీ వన్డే, టెస్టు ఫార్మాట్‌లోనే ఎక్కువగా జరుగుతుండేవి. అప్పట్లో వన్డేల్లో 400 పరుగులు చేయడం గొప్పగా చూసేవారు. కానీ రెండు ఇన్నింగ్స్ లు కలిపి 800 పరుగులకు పైగా చేయడం చిన్న విషయం కాదు. తాజాగా మ్యాచ్‌కు నేటితో 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి గుర్తుకు చేసుకుందాం.మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 434 పరుగుల భారీ స్కోరు చేసింది. అప్పటివరకు వన్డే క్రికెట్‌లో ఏ జట్టుకైనా ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. కెప్టెన్ రికీ పాంటింగ్ 164 పరుగులతో యాంకర్ పాత్ర పోషించగా, గిల్‌క్రిస్ట్ (55), సైమన్ కటిచ్ (79), మైక్ హస్సీ (81) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే కొండంత లక్ష్యం చూశాకా రెండో బ్యాటింగ్‌కు దిగే ఏ జట్టైనా భయపడాల్సిందే. కానీ సౌతాఫ్రికా మాత్రం ఏమాత్రం బెరుకు లేకుండా ఇన్నింగ్స్ ఆడడం మొదలెట్టింది. కొండంత స్కోరు టార్గెట్‌గా ఉంచడంతో ఆస్ట్రేలియా కూడా మొదట్లో సఫారీల ఇన్నింగ్స్‌ను లైట్ తీసుకుంది. కానీ ఓపెనర్ హర్షలే గిబ్స్ (175 పరుగులు), గ్రేమీస్మిత్ (90 పరుగులు) మొదటి నుంచే ధాటిగా ఆడడంతో సౌతాఫ్రికా స్కోరు పరుగులెత్తింది. చూస్తుండగానే లక్ష్యం కరిగిపోతు వచ్చింది. అయితే మధ్యలో సౌతాఫ్రికా వికెట్లు కోల్పోయినప్పటికీ మార్క్ బౌచర్ (50 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడి ఒక బంతి మిగిలి ఉండగానే దక్షిణాఫ్రికాను గెలిపించాడు. ఇక క్రికెట్ చరిత్రలో అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమంటే ఇదేనేమో అనిపించింది. అప్పటిదాకా వన్‌సైడ్ భారీ స్కోర్లు ఎక్కువగా కనిపించేవి. కానీ ఈ మ్యాచ్ తర్వాత భారీ టార్గెట్లు కూడా అవలీలగా ఛేదించడం మొదలయ్యిందని చెప్పొచ్చు. క్రికెట్ చరిత్రలోనే ఇదొక గొప్ప మ్యాచ్‌గా మిగిలిపోయిందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఎన్ని ఘనతలు సాధించినప్పటికీ వరల్డ్‌కప్ లోటు మాత్రం అలాగే ఉండిపోయింది. దురదృష్టకరమైన జట్టుగా పేరు పొందిన సౌతాఫ్రికా ఇప్పటివరకు గెలిచిన ఏకైక ట్రోఫీ ఐసీసీ నాకౌట్ చాంపియన్స్ ట్రోఫీ మాత్రమే కావడం గమనార్హం.



# 'వృష కర్మ' కోసం బీస్ట్ మోడ్‌లోకి మారిన నాగ చైతన్య

## 6 ప్యాక్ లుక్‌తో ఫ్యాన్స్‌కి షాక్ ఇచ్చిన చైతు

అక్కినేని వారసుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుసగా వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. "దీవఅఅస్త్రాాతీయబఅ" అనే క్యాప్షన్‌తో ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానులు ఫైర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. "అన్నా నీ మూవీ కోసం వెయిటింగ్", "వృషకర్మ ఇన్ యాక్షన్", "చైతు ట్రాన్స్‌ఫర్మేషన్ సూపర్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అలాగే ఈ కొత్త లుక్‌కు కారణమైన ఫిట్‌నెస్ ట్రైనర్ కూడా స్పందిస్తూ, "నీ ఈ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో నా వంతు పాత్ర ఉన్నందుకు సంతోషంగా ఉంది" అని రిప్లై ఇవ్వడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.




# అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా' టీజర్ విడుదల

బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్-కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.




# ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో నాకు సంబంధం లేదు బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'ఎప్‌స్టీన్ ఫైల్స్' వివాదంలో తన పేరు వినిపించడంపై ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ తీవ్రంగా స్పందించారు. అమెరికన్ బిలియనీర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక అక్రమ రవాణా కేసులో బయటపడిన పత్రాలలో తన పేరు ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన పూర్తిగా తోసిపుచ్చాడు. తనకు ఆ ఫైల్స్‌తో కానీ, అందులో ఉన్న ఈమెయిల్స్‌తో కానీ ఎటువంటి సంబంధం లేదని అనుగార్ క్లారిటీ ఇచ్చాడు. 2017లో ఎప్‌స్టీన్ నిర్వహించిన ఒక ఈవెంట్ కోసం తాను బీజింగ్ వెళ్లాననే వార్తల్లో నిజం లేదని, అసలు తన జీవితంలో ఇప్పటివరకు బీజింగ్‌నే సందర్శించలేదని అనురాగ్ అన్నారు. 2014 కంటే ముందు కేవలం సినిమా లొకేషన్ల కోసం ఒక్కసారి మాత్రమే చైనా వెళ్లానని, అది కూడా శంఘైకి మాత్రమేనని వివరించారు. ఒక వక్తగా తనకు అనేక ఆహ్వానాలు వస్తుంటాయని, అంతమాత్రాన ఆ ఈవెంట్లతో తనకు సంబంధం ఉన్నట్లు కాదని ఆయన పేర్కొన్నారు. తన సినిమాల కంటే ఇలాంటి అనవసర పుకార్ల ద్వారానే తన పేరు ఎక్కువగా చర్చకు రావడంపై ఆయన అసహనం వ్యక్తం చేస్తూ, కేవలం ఏదో ఒక ఈమెయిల్‌లో పేరు కనిపించినంత మాత్రాన నిందలు వేయడం సరికాదని కొట్టిపారేశారు. అమెరికన్ బిలియనీర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ మైనర్ బాలికలను ట్రాప్ చేసి, ఒక భారీ లైంగిక అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను నడిపిన వ్యవహారానికి సంబంధించిన కీలక పత్రాలనే 'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంటారు. ప్రపంచ దేశాల అధ్యక్షులు, వ్యాపారవేత్తలు, మరియు సినీ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఎప్‌స్టీన్, 2019లో అరెస్టయి జైలులోనే అనుమానాస్పదంగా మరణించారు. ఇటీవల అమెరికా కోర్టు బహిర్గతం చేసిన సుమారు 900 పేజీల ఈ పత్రాల్లో ఎప్‌స్టీన్ ప్రైవేట్ ద్వీపానికి వెళ్లిన వారు, ఆయన విమానాల్లో ప్రయాణించిన ప్రముఖుల పేర్లు, కాల్ రికార్డులు మరియు బాధితుల సాక్ష్యాలు ఉన్నాయి. ఈ జాబితాలో బిల్ క్లింటన్, డొనాల్డ్ ట్రంప్, బ్రిటన్ ప్రిన్స్ ఆండ్రూ వంటి అగ్రనేతల పేర్లు ప్రస్తావనకు రావడంతో అంతర్జాతీయంగా సంచలనం రేగింది. ఈ ఫైల్స్‌లో పేరు ఉన్నంత మాత్రాన వారంతా నేరస్తులు కాకపోయినా, ఎప్‌స్టీన్ నడిపిన చీకటి సామ్రాజ్యంతో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయనే చేదు నిజాలు ఈ పత్రాల ద్వారా బయటపడుతున్నాయి.




# 'ధురంధర్' నుంచి అదిరిపోయే అప్‌డేట్.. ఐకానిక్ 'ఆరి ఆరి' సాంగ్ విడుదల




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కలయికలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రేజీ సీక్వెల్‌కు సంబంధించి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ఆరి ఆరి' సాంగ్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. 2003 నాటి పాపులర్ బాంబే రాకర్స్ పాటను శాశ్వత్ సచ్‌దేవ్ ఆధునిక బీట్స్‌తో రీమిక్స్ చేయగా, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాట విజువల్స్ అదరగొడుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ 310 మిలియన్లకు పైగా వ్యూస్‌తో రికార్డులు సృష్టించగా, తాజాగా విడుదలైన ఈ సాంగ్ సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది. దాదాపు రూ.400 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ జస్కిరాత్ సింగ్ రంగీ మరియు హమ్జా అనే రెండు విభిన్న పాత్రల్లో ద్విపాత్రాభినయం చేయబోతున్నాడు. అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్ మాధవన్ వంటి అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం భారత గూఢచారి వ్యవస్థ చుట్టూ సాగే హై-వోల్టేజ్ డ్రామాగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక మార్చి 18 సాయంత్రం నుంచే భారీ ఎత్తున పెయిడ్ ప్రివ్యూలు ప్రదర్శించనుండగా, అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఇప్పటికే ఈ చిత్రం 'స్త్రీ 2' రికార్డులను అధిగమించి ఆల్-టైమ్ రికార్డ్ దిశగా దూసుకుపోతోంది.

# ఆసక్తికరంగా 'దీవాన' టీజర్

టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా "ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు" మరియు "అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా" వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com